


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం , 13 ఆగస్టు 2025

పేజీలు 17


## అనంత జీవనాడికి ప్రాణ వాయువులూదేరా..?

# ఆర్డీటీ ఫైల్స్..

ఐదున్నర దశాబ్దాలుగా ఉమ్మడి జిల్లా ప్రజల జీవన గమనాన్ని మార్చడంలో ఆర్డిటి విశేష కృషి చేసింది. ఆ సేవలను మననం చేస్తూ.. విద్య, వైద్య, వ్యవసాయ, గృహ, క్రీడ రంగాల్లో ఆర్డిటి సలిపిన కృషిని నేటి దినపత్రిక సూర్య ఆర్డిటి ఫైల్స్ రూపంలో పాఠకుల ముందుకు తీసుకురాబోతోంది.




ఆర్‌డిటి.. ఇది మూడు అక్షరాలూ.., లేక మూడు పదాల సమాహారమో కాదు.. ఐదు దశాబ్దాలకు మించి అనంత జిల్లా ప్రజల భావోద్వేగా అనుబంధమే ఆర్డిటి. 1969 లో స్పెయిన్ దేశం నుంచి వచ్చిన ఫాదర్ ఫెర్రర్ కరువు కాటకాలతో కుమారులుతున్న అనంత జిల్లాలో ఆదుకోవాలన్న సత్సంకల్పంతో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ప్రారంభించారు. అప్పటినుంచి విద్య వైద్య గృహ వ్యవసాయ క్రీడ వంటి రంగాలలో అత్యుత్తమ సేవలు అందిస్తూ.. వేలాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపింది.

అనంతపురం విద్య మేజర్ న్యూస్

04

అమిత్ షా హామీపై సర్వత్ర ఆసక్తి ఉత్కంఠ..

ఇప్పటికే ఆగిన ఆర్డిటి సెట్ ఇతర సేవలు...

వందలాది విద్యార్థులు, వేలాది ప్రజలపై ప్రభావం..






### మున్సిపాలిటీలకు ఆదాయం పెంచే విధంగా

## చర్యలు తీసుకోవాలి...

### నిరుపయోగంగా ఉన్న భవనాలను డెమాలిష్ కు చర్యలు తీసుకోవాలి..


### జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

పుట్టపర్తి.మేజర్ న్యూస్: మున్సిపాలిటీలకు ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కదిరి, పుట్టపర్తి మున్సిపల్ అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ కదిరి పట్టణమలో గల పాత మునిసిపల్ కార్యాలయ భవనమును మరియు హిందూపురం రోడ్డు నందు గల పాత మునిసిపల్ ఉన్నత పాఠశాల భవనము శిథిలావస్థ దశలో ఉన్నందున వాటిని పడగొట్టి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించుటకు, హిందూపురం రోడ్డు నందు శిథిలావస్థ దశలో ఉన్న పాత మునిసిపల్ ఉన్నత పాఠశాల భవనమును పడగొట్టి మల్టిలెవల్ పార్కింగ్ నిర్మించుటకు ఆమోదము తెలిపారు. మున్సిపాలిటీకి ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మల్టిపుల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ ఛైర్పర్సన్ దిల్షాదున్నిసా, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ సంజీవ్ కుమార్, కదిరి, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ లు, పబ్లిక్ హెల్త్ ఇంజినీర్ నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టర్‌ను కలిసిన కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్

కదిరి, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ను మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కదిరి మున్సిపల్ ఛైర్ పర్సన్ దిల్షాదున్నీసా బాహావుద్దిన్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఇందులో భాగంగానే కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేశారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. మీ వంతు గా కదిరి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ ను కోరినట్లు మున్సిపల్ ఛైర్ పర్సన్ తెలిపారు.

## యూరియా కొరతతో అల్లాడి పోతున్న రైతులు




**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** గత కొద్దీ నెలలుగా పట్టణములో యూరియా కొరతతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నా యి, రైతులు పండించే అన్ని రకాల పంటలకు ఉపయో గపడుతుంది. పట్టణంలోని అన్ని ఎరువుల దుకాణలలో యూరి యా లేదని తెలుపుతూ ఉన్నారు. సంబంధిత అధికారులు దీన్ని గుర్తించు కొని రైతులు కష్టాలు తెలుసుకొని సప్లై చేపించాలని రైతులు కోరుకుంటున్నారు.

## నులిపురుగులతో పిల్లల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి

### వైద్యాధికారి డాక్టర్ పావని



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నెల నుంచి సంక్రమించే నులిపురుగుల వలన పిల్లల్లో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి, నులి పురుగుల వలన కలిగే అనర్థాలను బడి పిల్లలకు వివరించారు. నేల నుంచి సంక్రమించే పులి పురుగుల వలన విద్యార్థుల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో రక్తహీనత సమస్య ఏర్పడుతుందని గుర్తు చేశారు. చేతుల శుభ్రత, మరుగుదొడ్ల వినియోగం మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్వాడి పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లోని 4638 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 98 శాతం పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసామని, మిగిలిన పిల్లలకు 2025 ఆగస్టు 20వ తేదీ మ్యాప్ అప్ రౌండ్ రోజున వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెచ్ఎం షకీలా భాను, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, పి ఈ టి చంద్రశేఖర్, ఏఎన్ఎం ఆశ జ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొంటారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక కేజీబీవీ పాఠశాల నందు మంగళవారం డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగు ల నివారణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో, మరియు అంగన్వాడి కేంద్రాలలో నందు వైద్య సిబ్బంది విద్యార్థులు భోజనం చేసినా తర్వాత ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు ఆల్బెండజోల్ 400ఎంజె మాత్రలు వేయడం జరిగింది. అలాగే విద్యార్థులు భోజనం చేసేటప్పుడు శుభ్రంగా చేతులు కడుక్కోవాలని, ఆకుకూరలు, కాయగూరలు శుభ్రంగా కడగాలని ఆరోగ్య సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పిల్లల పోషక ఆహార లోపం, రక్తహీనత తగ్గించడం, శరీరక మానసిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం గురించి విద్యార్థులకు సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం కేజీబీవీ పాఠశాల నందు డాక్టర్లు కార్తీక్ రెడ్డి, ప్రియాంక విద్యార్థులకు మాత్రలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగరత్న బాయి, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, సిహెచ్ఓ పద్మావతి, విజయ్ కుమార్, సరోజమ్మ, ఏఎన్ఎం రాధమ్మ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి సోమన్నను సన్మానించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ సహాయమంత్రి సోమన్నను ఎమ్మెల్యే అమిలినేని ఘనంగా సన్మానించి తిరుమల ప్రసాదాన్ని అందించారు. రెండు రోజులుగా ఢిల్లీలో ఆర్డీటీ సంస్థ ఎఫ్ సి ఆర్ ఎ రెన్యూవల్ కోసం ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులను కలవడం జరిగింది. అందులో భాగంగానే మంగళవారం కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నను ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు, దగ్గుబాటి వెంకట ప్రసాద్, ఎమ్మెఎస్ రాజు కలవడం జరిగింది. మంత్రి సోమన్న ప్రత్యేకంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుని సన్మానించారు. కేంద్ర ఉక్కు పరిశ్రమ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు : ఢిల్లీలో మంగళవారం కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి హెచ్ డీ కుమారస్వామిని ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు, దగ్గుబాటి వెంకట ప్రసాద్, ఎమ్మెస్ రాజు కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో ఆర్డీటీ సేవలు యదాతతంగా కొనసాగేలా ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించాలని, ఈ విషయాన్ని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే నిర్ణయం తీసుకునేలా చూడాలని మంత్రికి విన్నవించారు.

## కూడేరు, కరుట్లపల్లి పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం...



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోని మంగళవారం నులిపురుగులు దినోత్సవము,సందర్భంగా స్థానిక మండల కేంద్రంలోని కూడేరులో జడ్పీహెచ్ఎస్ స్కూల్, నందు ఆల్బెండజోలు విద్యార్థులకు మాత్ర లు వేయడం జరిగినది, ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లలితమ్మ, అదేవిదంగా యంపిపి స్కూల్ కరుట్లపల్లి నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడేరు వైద్యధికారిణి యస్. ఉషారాణి పాఠశాల విద్యార్థులకు నులిపురుగలు నివారణ మాత్రలు ఆల్బెండ జోలు వేయడం జరిగినది. కూడేరు మండలం నందు 2సం.నుండి 19 సం. పిల్లలు దాదాపు 8100 మంది పిల్లలు వున్నారు వారిలో 7950 మంది పిల్లలకు నులిపురుగులు నివారణ మందులు ఆల్బెండ జోలు మాత్రలు మండల వ్యాప్తంగా అన్నీ ఆంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలకు కే జి బి వి పాఠశాల కాలేజ్లలో వేయడం జరిగినది. దాదాపు 98 శాతం, మండలం మొత్తం వేయడం జరిగిందని, మండల వైద్యాధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాల హెడ్మాస్టర్లు టీచర్స్, అంగనివాడి వర్కర్స్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐవైఎం సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో మంగళవారం ఐడిల్ యూత్ మూమెంట్ (ఐవైఎం) సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2025-27 సంవత్సరాలకు బాధ్యులను ఎన్నుకోవడానికి ఐవైఎం స్థానిక సభ్యుల సమావేశం నిర్వహించబడినది. గుంతకల్లు ఐవైఎం శాఖ అధ్యక్షునిగా షేక్ ఖాజా ముక్తియార్ (మైను), కార్యదర్శిగా షేక్ షేక్షా వలి, కోశాధికారిగా కె అబ్దుల్ రహిమాన్, ఉపాధ్యక్షులు సయ్యద్ తన్వీర్ అహ్మద్, సహ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, సహ కోశాధికారిగా హుస్సేన్ ఖాన్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక అనంతపురం జిల్లా బాధ్యులు జనాబ్ హబీబ్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో సభ్యులు అబ్దుల్ ఆజీజ్, తాహిర్, అబ్దుల్ రహిమాన్, ఇమ్రాన్, రఫీక్, నదీమ్, అయ్యూబ్ లు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీలో నిర్లక్ష్యం చేయొద్దు

### జిల్లా క్షయ నివారణ వైద్యాధికారి అనుపమ జీన్స్



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీలో నిర్లక్ష్యం చేయొద్దని జిల్లా క్షయ నివారణ అధికారి అనుపమ జేమ్స్ అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె వైద్యాధికారులతో మాట్లాడుతూ మురుకులు నివారణ కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మాత్రులు పండుగ నిర్లక్ష్యం చేయకుండా వైద్య సిబ్బంది పనిచేయాలని సూచించారు. అనంతరం స్థానిక జ్యోతిబా గురుకుల పాఠశాలలో జరుగుతున్న నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారులు డాక్టర్ తరుణసాయి, డాక్టర్ సోమేశ్ కుమార్, జిల్లా లేప్రొసీ అధికారి నాగప్ప, జిల్లా డాట్ ప్లస్ పర్యవేక్షకుడు, మహేష్, కళ్యాణదుర్గం క్షయ నివారణ పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ, శివకుమార్ మాణిక్యారావు, ప్రకాష్, హేమలత మరియు సుబ్బంది పాల్గొన్నారు.

## మారెమ్మ, దేవమ్మ ఆలయంలో వార్షిక గంగ పూజ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని నింబగల్లులో వెలసిన పురాతన మారెమ్మ, దేవమ్మ దేవాలయంలో వార్షిక గంగ పూజను పురస్కరించుకుని అర్చకులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వా వసు నామ సంవత్సరం, శ్రావణమాసం, తదియ మంగళవారం ఉదయాన్నే ఆలయ అర్చకులు మారెమ్మ, దేవమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. అంతకుమునుపు అమ్మవార్లను పట్టు వస్త్రాలతో, వివిధ పుష్పాలతో అందంగా అలంకరించి కొలువు దీర్చారు. సాయంత్రం తుంగభద్ర ఎగువ కాలువ నుంచి తీసుకొచ్చిన పవిత్ర తుంగభద్ర జలాలను ( గంగను ) కళశాలు, మేళ తాళాలతో ఊరేగింపుగా గ్రామం పురవీధుల వెంబడి ఆలయానికి చేర్చారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మారెమ్మ, దేవమ్మ అమ్మవార్లను దర్శించుకుని భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు కోక దాము, జెట్టి అంజిరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తిప్పన్న, రామచంద్ర, మారెప్ప, తిప్పయ్య, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## బడి పిల్లల్లో నులిపురుగుల నివారణకు.. ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

### వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి



**వజ్రకరూర్, మేజర్ న్యూస్:** నులిపురుగుల మూలంగా పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని, వీటివల్ల శారీరక, మానసిక ఎదుగుదల క్షీణిస్తుందని, నులిపురుగుల నిర్మూలనలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలు ప్రతి విద్యార్థి మింగాలని వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని స్థానిక కాటా వెంకటప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మంగళవారం హెచ్ఎం లు స్వర్ణలత, కేటి రంగ ప్రసాద్ అధ్యక్షతన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి డాక్టర్ తేజస్వి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏడాది వయసు నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400 ఎం జి మాత్రలు మింగించారు. ప్రతి ఏటా రెండుసార్లు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని, 1 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు అర మాత్రను పొడిచేసి వేయాలని, 2 నుంచి 19 ఏళ్ల పిల్లలకు, విద్యార్థులకు ఒక మాత్ర ఇవ్వాలని తెలిపారు. ఆగస్టు 12న డి వార్మింగ్ చేయబడని పిల్లలకు ఆగస్టు 20వ తేదీన జరిగే మ్యాప్ అప్ కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఉంటుందని గుర్తు చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాగులుపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ సర్దార్ వలి బడి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో బడి పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రుల పంపిణీకి పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. రక్తహీనతకు కారణమయ్యే పలు రకాల పరాన్న జీవుల వ్యాప్తి గురించి వివరించారు. ఆరు బయట మలవిసర్జన చేయరాదని, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగాన్ని అలవాటుగా చేసుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బెంజిమెన్, భారత సేవారత్న జాతీయ అవార్డు గ్రహీత ఎంపీ మల్లికార్జున, సి హెచ్ ఓ లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# నియోజకవర్గ పరిధిలో పెట్రేగిపోతున్న నల్ల బొగ్గు మాఫియా

### మామూళ్లు ఇస్తున్నాం మాకేం భయం

### బొగ్గు కాల్చడం మాటున వన్యప్రాణులు బలి

### పడకేసిన అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ

### యథేచ్ఛగా కాలిపోతున్న పచ్చని కలప

### ఇతర ప్రాంతాలకు తరలిపోతున్న నల్ల బంగారం

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలో పచ్చని చెట్లను నరికి బొగ్గును కాల్చడం కాల్చిన బొగ్గును ఇతర ప్రాంతాలకు తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్న సంస్కృతి నానాటికి పెరిగిపోతున్న నల్ల బొగ్గు మాఫియా అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని పలు గ్రామాలలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గ పరిధిలో కుందుర్పి సెట్టూరు బ్రహ్మసముద్రం కంబదూరు మండల పలు గ్రామాలలోనూ బొగ్గు కాల్చడానికి మహారాష్ట్ర నిర్వాహకులు అరకొర పర్మిట్లను అటవీశాఖ అధికారులతో తీసుకొని విచ్చలవిడిగా నల్ల బొగ్గును కాల్చి వేస్తున్నారు అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ పడకేసిందని అటవీశాఖ అధికారులకు మామూళ్లు ఇస్తున్నాం మాకేం భయం అన్న రీతిలో బొగ్గు కాల్చి మహారాష్ట్ర నిర్వాహకులు మీరు ఏమైనా చేసుకోండి మాకేం భయం లేదు అన్న రీతిలో వ్యవహరించడం కోసమెరుపు తద్వారా నిర్వాహకులు బొగ్గును కాల్చడం మాటున ఒకటి రెండు పర్మిట్లను అధికారులతో అనుమతి పొంది అనేక చోట్ల అక్రమంగా బొగ్గును తుదముట్టిస్తున్నారు దీంతో బొగ్గును కాల్చడం మాటున వన్యప్రాణాలు భలి అవుతున్నాయని అరకొర పర్మిట్లతో మరియు బినామీ పేర్లతో మరికొందరు ఇష్టారాజ్యంగా బొగ్గును కాల్చుతున్నారు. నిర్వాహకులు ఇతర రాష్ట్రాలకు నల్ల బజారుకు నల్ల బంగారం బొగ్గు తరలించి భారీ ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారని తెలుస్తోంది. ఒక పర్మిట్ మంజూరు కావాలంటే ఐదు పదివేల దాకా ఆ శాఖ అధికారులకు ముట్టజెప్పాల్సిన పరిస్థితి ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామాలలో కంపచెట్ల పొదలను నరికి కాల్చి బొగ్గులు బస్తా తయారు చేస్తే కూలీలకు ఒక బస్తాకు రూపాయలు 150 రూపాయలు ధర చెల్లిస్తారు, కానీ ఒక బస్తాకు బొగ్గు కాల్చి నిర్వాహకుడు మాత్రం మార్కెట్లో 1000 రూపాయలకు విక్రయిస్తారని సమాచారం తద్వారా ఒక బస్తా బొగ్గులకు రూపాయలు 850 రూపాయలు అధిక ఆదాయం చేకూరుతుందని అలాగే కంప చెట్ల పొదల మాటున నెమళ్లు కుందేళ్లు జింకలు, స్వేచ్ఛగా జీవిస్తున్నాయి కానీ కంప చెట్లను బొగ్గుల నిర్వాహకులు కూలీలతో నరికి వేయించడంతో వన్యప్రాణాలు మాయమవుతున్నాయని చర్యలు తీసుకోవాల్సిన అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని పర్యావరణ పరిరక్షణ విస్మరించి తమకు ఆదాయం వస్తే చాలు అన్న రీతిలో అధికారుల పర్యవేక్షణ ఉందని గ్రామీణ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. మహారాష్ట్ర కూలీల చేత పర్మిషన్ లేని కంపచెట్లను తొలగించి ఎక్కడికక్కడే చెట్లను కాల్చేలా వ్యవహరిస్తున్నారని అంతేకాకుండా పర్మిట్ ఒకరి పేరు కాల్చేది మరొక బినామీ పేరు మీదనే మహారాష్ట్ర నుంచి చౌక ధరకు కూలీలను తెచ్చుకొని వారి కష్టం కూడా నిర్వాహకులు దోచుకుంటున్నారని, నల్ల బంగారాన్ని నల్ల బజారుకు తరలించి అధిక ధరకు సొమ్ము చేసుకుంటున్నారని, మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలు చర్చించుకోవడం విశేషంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామీణ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనిపై ఫారెస్ట్ రేంజర్ రామచంద్రుడును సూర్య మేజర్ న్యూస్ వివరణ కోరగా రేపు వెళ్లి పరిశీలిస్తానని సమాధానం దాటివేశారు.

# బిటిపి కాలువ నిర్మాణానికి భూములు పోయిన రైతులు పంట సాగు చేపట్టరాదు

### తహసిల్దార్ బి అనిల్ కుమార్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని దుద్దేకుంట, కోనంపల్లి, గంగవరం గ్రామానికి చెందిన రైతులు ఇదివరకే బిటిపి కాలువ నిర్మాణానికి భూసేకరణకు జరిగిందని, కాలువ నిర్మాణం భూములు ఇచ్చిన రైతులు ఆ భూముల్లో ఎలాంటి పంటలు సాగు చేయకూడదని, నేటి నుండి (బుధవారం) కాలువ పనులు మొదలవుతాయని తహసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో కసాపురం అంజన్నకు మన్యు సూక్త హోమం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం పూర్వా భాద్ర తీరు నక్షత్రం సందర్భంగా స్వామివారికి విశేష పూజలు చేశారు. ఆలయ యాగశాలలో స్వామివారి ఉత్సవమూర్తికి తిరుమం జన స్నపనం మాన్య సూక్త హోమం తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిం చారు. ఆలయ ఈవో మేడేపల్లి విజయ రాజు, వేద పండితులు, అధికారులు, అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే దేవస్థాన తోట నందు నూతనం గా నిర్మిస్తున్న గోశాల పనులను మరియు గోవులకు పచ్చిగడ్డి, రామదూత నిలయం పలు ప్రదేశాల ను ఆలయ ఈఓ మేడేపల్లి విజయరాజు, ఆలయ అధికారులు పరిశీలించారు. **అంజన్న వెండి రథోత్సవం :** గుంతకల్లు మండలం కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసం 3వ మంగళవారం సందర్భంగా ఈవో విజయరాజు, అనువంశిక ధర్మకర్త కె సుగుణమ్మ, ప్రధాన అర్చకులు కె రాఘవాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి పంచామృతా భిషేకం, పుష్పాలంకరణ చేసి వెండి రథోత్సవంలో భక్తులకు దర్శనం కల్పించా రు. ఈ కార్యక్రమంలో అధికారులు, వేద పండితులు, అర్చక సిబ్బంది,

# అనంతపురం నగరంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ట్రాఫిక్ నిబంధనలు

### పాటించని వారిపై జరిమానాలు వేసిన రెండో పట్టణ ఎస్ఐ రుశేంద్రబాబు.



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. అనంతపురం నగరంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండవ పట్టణ ఎస్సై రుశేంద్రబాబు విజువల్ పోలీసింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు. పాటించకుండా వెళ్తున్న వారిపై జరిమానాలు వేశారు. త్రిబుల్ రైడింగ్ వెళ్తున్న వారిని ఆపి జాగ్రత్తగా వెళ్లాలని జరిమానాలు వేసి హెచ్చరికలు జారీ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను పరిశీలించారు. వేగంగా వెళుతున్న యువతను ఆపి జాగ్రత్తగా వెళ్లాలని ప్రాణాల మీదకు తెచ్చుకోకూడదని జాగ్రత్తలు చెప్పారు.

# మండల వ్యాప్తంగా జాతీయ నులి పురుగులకు నిర్మూలన కార్యక్రమము



యాడికి, మేజర్ న్యూస్ : జాతీయ పురుగుల నిర్మూలన కార్యక్రమం పురస్కరించుకొని మంగళవారం వైద్యులు విష్ణుమూర్తి, జిల్లా ప్రత్యేక అధికారి, వైద్యాధికారి పరమేశ్వర్, సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలందు అంగన్ వాడీ కేంద్రాలలోని చిన్నారులకు, ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వరకు విద్యార్థినీ, విద్యారులకు ఆల్బెండజోల్ మాత్రల్ని మధ్యాహ్న భోజనం తర్వాత పంపిణీ చేశారు. వర్షాకాలంలో వచ్చు మలేరియా, తదితర జ్వరాలపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి, మండల విద్యాధికారి కాసప్ప ప్రధానోపాధ్యాయులు, సిహెచ్ జుబేదా, సూపర్వైజర్లు రాంప్రసాద్ గౌడు, శోభా కుమారి, ఉపాధ్యాయులు, ఎంఎల్హెచ్పి లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఏఎస్ఐకు సన్మానం

### వారు చేసిన సేవలు మరువలేనివి - ఎస్ఐ శివ, ఏఎస్ఐ రామదాసు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో బదిలీపై వెళ్లిన ఏఎస్ఐ కుమార్ స్వామికి ఎస్సై శివ, ఏఎస్ఐ రాందాస్ ఆధ్వర్యం లో పోలీస్ సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి శాలువాతో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివ, మాట్లాడుతూ ఏఎస్ఐ కుమార్ స్వామి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించారాని, వారు సేవలు మరువలే మని కొనియాడారు. ఏఎస్ఐ బెలుగుప్ప స్టేషన్ నుండి డిసిఆర్ బి అనంతపురం కు బదిలీ పై వెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కుల మంజూరు

### అభాగ్యులు పాలిట అండగా నిలిచిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



ఆత్మకూరు, మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ నిరుపేదల పట్ల ప్రేమను అనురాగాలను పంచుతూ, వారికోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాన్ని తెచ్చి నిరుపేదలను ఆదుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు మం డలం తలుపురు గ్రామానికి చెందిన సంకేపల్లి చంద్రారెడ్డి, అంకే పెద్దన్న, హరిజన వెంకటేశ్, ఎల్లమ్మ, మంగళ శ్రీరామ్ వీరందరికీ తన నియోజకవర్గంలోని ప్రతి కుటుంబాలకు ఒక పెద్ద కూతురిలా నిలిచి వారికి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, గడిపుటి నారాయణస్వామి, హిందూపూర్ పార్లమెంట్ అధి, కార ప్రతినిధి శశాంక్ చౌదరి, కష్టర్ ఇన్చార్జిలు గడుపుటీ కృష్ణమోహన్, వెంకట్ నారాయణ, నరసింహ చౌదరి, ప్రధాన కార్యదర్శి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు అశ్వర్థ రెడ్డి, మాజీ డీలర్ నారాయణస్వామి, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్రిస్వామి, దానకర్ణ కందుల ఓబుళపతి గుజ్జల వెంకటేశు , తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# రెండు ఆటోలు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: పెద్దవడుగూరు సమీపంలోని చేనేత కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నేసే కాలనీకి చెందిన పుల్లమ్మ అనే మహిళకు గాయాలయ్యాయి పుల్లమ్మ తో పాటు కాలనీకి చెందిన మరి కొందరికి మహిళ కూలీలు కండ్ల గూడూరు గ్రామానికి పొలంలో కలుపు తీసే పనులకు వెళ్లి ఆటోలో తిరిగి వస్తున్న తరుణంలో ఎదురుగా వచ్చిన మరో ఆటో ఢీకొనడంతో పుల్లమ్మకు కుడి కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు విచారణ చేపట్టారు.

# ఎస్వీఐటీ విద్యార్థిని మిస్సింగ్

### రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు విచారణ.



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం సెట్టూరు సమీపంలోని బసంపల్లికి. లక్ష్మీ(23) అనంతపురం నగరంలో ఎస్వీఐ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతుంది నిన్నటి దినం కాలేజీ నుంచి బయలుదేరి, సప్తగిరి సర్కిల్లో నుంచి కనబడకుండా పోయినట్లు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు .ఎవరికైనా తెలిస్తే రెండో పోలీస్ స్టేషన్ ని సంప్రదించాలని పోలీస్ లు. తెలియజేశారు.



## నిర్దేశిత ప్రణాళికతో గవి మఠం అభివృద్ధి పనులు

### గవి మఠం మేనేజర్ ( ఇన్చార్జ్ ) కె రాణి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠంలో పలు అభివృద్ధి పనులు, మరమ్మత్తులను నిర్దేశిత ప్రణాళికలతో చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు గవి మఠం మేనేజర్ (ఇన్చార్జ్) కె. రాణి తెలిపారు. మంగళవారం కర్నూలు దేవదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అనంతపురం సహాయ ఇంజనీర్ గవి మఠం మేనేజర్ కె రాణితో కలిసి గవి మఠం ప్రాంగణాన్ని పరిశీలించారు. వీలైనంత త్వరలో అభివృద్ధి పనులు, మరమ్మత్తు పనులకు సంబంధించి ప్రణాళికలు, అంచనా విలువలు సిద్ధం చేసి పంపుతామని దేవదాయ శాఖ ఇంజనీర్లు తెలిపినట్లు గవి మఠం మేనేజర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, మధు, వెంకటేశులు, రఘు, కరిబసీ తదితరులు పాల్గొన్నారు.

---

## యువతలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన పెంచాలి

### డియంహెచ్ఓ డా.ఈ.బీ దేవి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లాలో సమగ్ర ఐ ఈ సి ప్రచార కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ డి ఎం హెచ్ ఓ ఆఫీసు వద్ద ప్రారంభమై తెలుగు తల్లి విగ్రహం మీదుగా అంబేద్కర్ సర్కిల్ మరియు జడ్జి బంగాళా మీదుగా తిరిగి డిఎంహెచ్వో ఆఫీసు వరకు జరిగింది. ర్యాలీ ప్రారంభిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి మాట్లాడుతూ ఈ సమగ్ర ఐ ఈ సి ప్రచార కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లో రెండు నెలల పాటు జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 400 స్కూల్స్ 80 కి పైగా కాలేజీలలో హెచ్ఐవి హెచ్ఐవి/ సుఖ వ్యాధుల నియంత్రణ మరియు మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం వల్ల కలిగే చెడు ప్రభావం పై ప్రజలకు ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ ఉద్దేశ్యాలను వివరించారు. హెచ్ఐవి సంక్రమించే మార్గాల పట్ల అవగాహన కల్పించటం, హెచ్ఐవి/ఎయిడ్స్ చట్టం 2017 పట్ల అవగాహన కల్పించటం, హెచ్ఐవి సోకే అవకాశం ఉన్న వర్గాలను హెచ్ఐవి పరీక్షలు చేయించుకునే లాగ ప్రోత్సహించటం, సుఖవ్యాధుల పట్ల అవగాహన, కండోమ్ (నిరోధ్) వాడకం వల్ల ఉపయోగాలు తెలియచేయటం, హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వారి పట్ల వివక్షను రూపుమాపటం వంటి ఉద్దేశ్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన పోస్టర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఇతర అధికారులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి ఓబులు, ఎయిడ్స్ నియంత్రణ విభాగం క్లస్టర్ సూపర్వైజర్ జీ. వి.రమణ, మురళి మోహన్, క్రిష్టప్ప,లింక్ వర్కర్ రమేష్,అనంత నెట్వర్క్ సిబ్బంది, ప్రాజెక్టు మేనేజర్లు నరేష్,మహేష్,శ్రీనివాసరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రమేష్, సిబ్బంది అనిల్, కిరణ్, నూర్ అహ్మద్, లోకేష్,సుధాకర్,రాధ, హ్యాండ్స్,ప్రగతి మహిళా మండలి, మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది, శ్రీ సత్య సాయి జూనియర్ కాలేజీ విద్యార్థినులు పాల్గొన్నారు.

---

# ఆర్డిటి ఫైల్స్..






▸▸ మొదటి పేజీ తరువాయి

అలాంటి ఆర్డిటి సంస్థకు ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ లైసెన్స్ నిలుపుదల కావడంతో 2021 సంవత్సరం నుండి ఇబ్బందులు ఎదురవుతూ వస్తున్నాయి. విదేశాల నుండి విరాళాలు నిధులు సమకూరడంలో ఎదురైన అవరోధాల కారణంగా వివిధ రంగాల్లో ఆర్డిటి అందిస్తున్న సేవలు మందగిస్తూ వస్తున్నాయి. తాజాగా 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆర్డిటి సెట్ కూడా నిలిపివేయడంతో వందలాదిమంది విద్యార్థులపై ప్రభావం పడింది. అదేవిధంగా వివిధరంగాల్లో సేవలు నెమ్మదించడంతో ఆ ప్రభావం ప్రత్యక్షంగా వేలాదిమందిపై చూపుతోంది.

**అనంత జీవనాడికి ప్రాణవాయువులూదేరా..? అమిత్ షా హామీపై సర్వత్ర ఆసక్తి ఉత్కంఠ..!!**

ఐదున్నర దశాబ్దాలుగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు అనేక సేవలు అందించి పేదరిక నిర్మూలనలో క్రియాశీలక భూమిక పోషించిన ఆర్డిటి సేవలకు ప్రాణవాయువులూదేరా..? అన్న ప్రశ్నలకు ఇప్పుడిప్పుడే సమాధానాలు దొరికే పరిస్థితి ఏర్పడుతోంది. కేంద్రమంత్రి రామ్మోహన్ నా యుడు ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని ఎంపీలు ఎమ్మెల్యేలు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కలిసి ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ లైసెన్స్ పునరుద్ధరించేలా కృషి చేయాలని కోరారు. ఇదే నేపథ్యంలో గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి కి ఆర్‌డిటి సమస్య గురించి విన్నవించిన విషయాన్ని ప్రస్తావిస్తూ అమిత్ షా త్వరలోనే పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడం తెలిసిందే. అయితే.. కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి అనంత జిల్లా ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని ఆర్డిటి సేవలు పునరుద్ధరించేలా నిర్ణయం తీసుకుంటుందా..? అన్న ఉత్కంఠ ఇక్కడి ప్రజల్లో లేకపోలేదు.

కాగా.. అనంత ప్రజల కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం కొన్ని నియమ నిబంధనలతో కూడిన అనుమతులు మంజూరు చేసే ఆలోచనలో ఉన్నట్లు కూడా మేధావులు భావిస్తున్నారు. ఏదేమైనప్పటికీ దాదాపు ఐదేళ్లుగా మందగిస్తున్న ఆర్డిటి సేవలు రెట్టింపు వేగంతో పునరుద్ధరించబడతాయన్న ఆశావాదం అనంత ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

---

# దొంగ ఓట్లతోనే కేంద్రంలో బిజెపి పాలన






- ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా చేతుల్లో కీలుబొమ్మలా ఎన్నికల కమిషన్
- అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన సీఎం చంద్రబాబు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో పోరాటం ఉధృతం చేస్తాం
- సిపిఐ అనంతపురం జిల్లా మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ
- నగరంలో వేలమంది సిపిఐ నాయకులు కార్యకర్తల మహా ప్రదర్శన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దొంగ ఓట్లతో 11 ఏళ్లుగా దేశంలో పాలన సాగిస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ . మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా 25వ మహాసభలు జిల్లా కార్యదర్శి సి. జాఫర్ అధ్యక్షతన ఘనంగా ప్రారంభమయ్యాయి. కొలుత ఉదయం 11 గంటలకు స్థానిక ఆర్ట్స్ కళాశాల నుండి టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్ మీదుగా కేసర్ కళాశాల వరకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు జెండాలు చేతబట్టి మహా ప్రదర్శన నిర్వహించారు. ఎర్రజెండాల భారీ ప్రదర్శనతో నగర వీధులన్నీ ఎరుపు మాయమయ్యాయి. అనంతరం కేఎస్ఆర్ కళాశాల వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ 140 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో వేలాది కులాలు, మతాలు భాషలు మాట్లాడే వ్యక్తులు ఉంటే హిందుత్వాన్ని పాటించాలని, ఆరెస్సెస్, బజరంగ్దళ్ పాలన కొనసాగిస్తున్నాంని దుయ్యబట్టారు. ఎలక్షన్ కమిషన్ ను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని, రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగించి ఎన్డీఏ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఓటర్లను మాత్రం జాబితాలో చేర్చి ఎన్నికల నిర్వహించడం ఈసీ కి పరిపాటిగా మారిందని, దీనికి సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం చార్జి సీట్లు వేయడం బెదిరింపులకు దిగడం ఎన్డీఏ పెద్దలకు పరిపాటిగా మారిందని అన్నారు. బెంగళూరులో మహదేవపుర లోక్ సభ కాన్స్టెన్సీ లో లక్ష ఓట్లకు పైగా గల్లంతయ్యాయని కాంగ్రెస్ అభ్యర్థి 34 వేల ఓట్ల మెజార్టీతో ఓడిపోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. రాహుల్ గాంధీ బయటపెట్టిన ఆధారాలకు ఈసీ సమాధానం చెప్పాలని నిలదీశారు. ఎలక్షన్ కమిషన్ అధికారులు తేలు కుట్టిన దొంగలు లాగా ఉన్నారని గతంలో టిఎన్ శేషన్ చేపట్టిన సంస్కరణలను గుర్తు చేశారు. మోడీ , అమిత్షాలకు లొంగిపోయిన ఈసీ ప్రతిపక్ష ఆందోళనలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సిబిఐ, ఈడి, ఐటి, ఎలక్షన్ కమిషన్ లాంటి వ్యవస్థలు అన్నిటినీ తమ గుప్పెట్లో పెట్టుకొని ప్రతిపక్షాలను నోరు మెదుపుకుండా చేస్తున్నారని అక్రమ కేసులు బనాయిస్తున్నారని , సిపిఐ మాత్రమే ధైర్యంగా మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. రైతుల సమస్యలు, ధరలు పెరుగుదల, ఉద్యోగాల కల్పన, నల్లధనం ఎక్కడికి పోయాయని నిలదీశారు. కమ్యూనిస్టులు రాబోవు రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆగస్టులో జరిగే రాష్ట్ర మహాసభలు డిసెంబర్లో జరిగే జాతీయ మహాసభల్లో పలు తీర్మానాలు చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని రామకృష్ణ అన్నారు.

164 సీట్లు ఇచ్చిన ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి చూపడం లేదన్నారు. అమరావతి పేరుతో వేల కోట్లు అప్పు చేసి తీసుకువచ్చి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేస్తున్నారని దుయ్యబట్టారు . 151 సీట్లు కలిగిన జగన్ కనీసం నెల నెల బటన్ నొక్కి జనానికి డబ్బు పంచాడని, చంద్రబాబు అలాంటిది ఏమీ చేయడం లేదని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర , రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీకి డబ్బులు తీసుకురాని చంద్రబాబు మోడీకి వంతు పాడుతున్నాడని ఆరోపించారు . రాష్ట్రంలో కల్తీ మద్యం అమ్మి గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని చెబుతున్న చంద్రబాబు ఆ డబ్బులు బయటకు తీసి ప్రజలకు పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలో లేఅవుట్లు, షాపింగ్ మాల్స్, సైకిల్ స్టాండ్ చివరికి చికెన్ సెంటర్ వాళ్ళతో బెదిరింపులకు పాల్పడి గొంతు పట్టుకుని కొట్టుకుంటూ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ కర్ణాటకలోని ధర్మస్థలంలో వందలాదిమంది మహిళల శవాలు బయటపడుతుంటే ఎన్డీఏ ప్రభుత్వం నోరు మెదపడం లేదని మండిపడ్డారు. గడిచిన 30 సంవత్సరాలుగా అక్కడ అనేక ఉద్యమాలు జరుగుతున్న ధర్మస్థల ఆలయ ట్రస్ట్ సభ్యులపై ఎలాంటి ఈగ వాలకుండా అక్కడి పోలీసులు ప్రభుత్వాలు కాపలా కాస్తున్నాయని ప్రశ్నించారు 2014 నుండి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని విధ్వంశాలు చేస్తుందని మత విద్వేషాలు రెచ్చగొట్టి మహిళలపై దాడులు జరుగుతున్న ఇప్పటివరకు మణిపూర్లో మోడీ పర్యటించకపోవడాన్ని నిలదీశారు.రాష్ట్రంలో అత్యధిక ఎమ్మెల్యే లను గెలిపించి అధికారం కట్టబెట్టిన ప్రజలకు చంద్రబాబు ఊహా లోకంలో విహరింప చేస్తున్నాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ ఆరోపించారు . రాష్ట్రంలో విలువైన భూములను కార్పొరేట్ వ్యవస్థలకు దారాదత్తం చేస్తున్నాడని విజయవాడలో ఆర్టీసీ స్థలాన్ని లు లు మాల్స్ కి ఇవ్వడానికి తప్పు పట్టారు. రైతాంగ అనుకూల నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలని, ఎన్నికల విధానంలో బ్యాలెట్ పద్ధతి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అంతకుముందు సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ స్వాగత ఉపన్యాసం చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి సిపిఐ నాయకులను వేదిక పైకి ఆహ్వానించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున వందన సమర్పణ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజినేయులు, జాన్సన్ బాబు,ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి అధ్యక్షులు చంద్రనాయక్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి, సి. మల్లికార్జున కార్యదర్శ వర్గ సభ్యులు ఎం.డి.సంజీవప్ప జె. రాజారెడ్డి, బి. కేశవరెడ్డి,ఎన్.శ్రీరాములు,జి.గోపాల్, పి. రామకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమ్మయ్య, ఎ. పద్మావతి మల్లికా ర్జున, టి.రంగయ్య, టీ. నారాయణస్వామి, బి. రమణ, వై. ఎల్. రామాంజ నేయులు, నాగార్జున, సంతోష్ కుమార్, చిరంజీవి, పెద్దయ్య, వీరభద్రస్వామి, రాజేష్, నాగరాజు, కులయ్య స్వామి, చెన్నప్పా యాదవ్.ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. కొంత్రేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో

# 350 ట్రాక్టర్లతో రైతుల కృతజ్ఞతా ర్యాలీ

## అన్నదాత సుఖీభవ రైతు హృదయాల్లో వెలిగిన దీపం

**పుట్టపర్తి/ కొత్తచెరువు మేజర్ న్యూస్ :** పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నేతృ త్వంలో అన్నదాత సుఖీభవ పథకం అమలు పట్ల కృత జ్ఞతగా మంగళవారం పుట్టపర్తి నియోజ కవర్గంలో అతిపెద్ద రైతుల ర్యాలీ నిర్వ హించారు. పుట్టపర్తి లోని గణేశ్ సర్కిల్ నుంచి కొత్తచెరువు మార్కెట్ యార్డు వరకు 350 ట్రాక్టర్లతో ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభు త్వానికి నిదర్శనం. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలోనే 46 లక్షల మంది రైతులకు రూ.3,174 కోట్లు మంజూ రయ్యాయి. అందులో సత్యసాయి జిల్లాలోనే 2,65,040 మంది రైతులకు రూ.180 కోట్ల 87 వేలు నేరుగా రైతు ఖాతాల్లో జమ య్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని, ఇలాంటి సేవలను జీవితాంతం గుర్తుంచు కోవాలని పిలుపు నిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలలో 98 శాతం అమలు చేశాం. సంక్షేమం, అభివృద్ధి రెండు మార్గాల్లోనూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది అన్నారు.




రైతుల పక్షపాతి నాయకుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబును అభి వర్ణించారు. ర్యాలీలో వందలాది మంది రైతులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సా హంగా పాల్గొన్నారు. ర్యాలీ గణేశ్ సర్కిల్ నుంచి సాయి ఆరామం, ఆర్టీసీ డిపో, చిత్రావతి రోడ్, కర్ణాటక నాగేపల్లి, జానకంపల్లి, బుక్క పట్నం చెరువు కట్ట, కొత్త చెరువు పట్టణం నెహ్రూ సర్కిల్ మీదు గా కొత్తచెరువు మార్కె ట్ యార్డు వరకు కొనసాగింది. మార్గ మంతా సూపర్ సిక్స్ హామీ సూపర్ చంద్ర బాబు అంటూ నినాదాలు మార్మో గాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఎరువులు కోసం రైతులు తిప్పలు

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం సొసైటీలో వద్ద వివిధ గ్రామాల రైతులు ఉదయం 6గంటలకే వరుసలో నిలుచుకుని ఎరువులు కోసం రైతులు తిప్పలు పడుతున్నారు. యూరియా సక్రమంగా అందడం లేదని రైతులు వాపోతున్నారు. ఖరీఫ్ సీజన్లో మండల వ్యాప్తంగా కంది, మొక్కజొన్న, వరి, పత్తి, తదితర పంటలు దిగుబడి రావాలంటే సేంద్రియ ఎరువులతోపాటు యూరియాను ఉపయోగిస్తే పంటలు బాగా పండుతాయని రైతులు చెబుతున్నారు. యూరియా కొంతమంది రైతులకు తప్ప అందరికీ అందడం లేదని రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఎరువుల కొరతను తీర్చాలని రైతులు కోరుతున్నారు.

## దేశభక్తిని చాటి చెప్పేలా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని సమాజంలో ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని దేశ భక్తిని చాటి చెప్పేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగరవేద్దామని బిజెపి మండల అధ్యక్షుడు వేమ నారాయణ , మేకల శ్రీనివాసులు, పిలుపు నిచ్చారు. మంగళవారం మండ ల కేంద్రమైన అమడ గూరులో బిజెపి మండల అధ్యక్షులు, వేమ నారాయణ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, ప్రజలు , విద్యార్థులతో కలిసి హర్ ఘర్ తిరంగా ర్యాలీ జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్ బస్టాండ్ వరకు నిర్వ హించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో మాన హారంగా ఏర్పడి హర్ ఘర్ తిరంగా ఉద్దేశం గురించి వివరించారు. 79 వ భారత స్వాతం త్ర దినోత్సవ వేడుకలో సందర్భంగా ఆగస్టు 2 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్య క్రమం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వ హించడం జరుగుతుం దని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి భారత స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని నింపడానికి, స్వాతంత్రం కోసం పోరాడిన ఆ మహాను భావుల స్మరించు కోవడం కోసం వారి త్యాగాలను భవి ష్యత్తు తరాలకు తెలియజేయడం కోసం ఈ కార్య క్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.సమాజంలోని ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందిం చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కుట్టు శిక్షణ మహిళా ఆర్థిక జీవన విధానానికి ఉపకరిస్తుంది

### మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలో రహమత్ పురం నందు ఉన్న కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో 144మంది మహిళలు 90 రోజులు పూర్తి చేసుకొన్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం మహిళలకు ప్రత్యేకంగా 5000కుట్టు మిషన్ లను దాదాపుగా 10 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రహమత్ పురం నందు ఉన్న కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు 90 రోజులు పూర్తి చేస్తున్నారన్నారు. అందువలన త్వరలోనే కుట్టు మిషన్లతో పాటు సర్టిఫికెట్లను ఎంఎల్ఏ చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మరియు ఉపాధి కల్పనా జరిగి కుటుంబ ఆదాయం, మహిళల్లో ఆత్మ స్థైర్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ ఆదిల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, వార్డు ఇంచార్జ్ ఇలియాజ్, టీడీపీ నాయకులు, శ్రీనివాస్ నాయుడు, షఫీ ఉల్లా, షఫీ, ఏజాస్, అబ్దుల్లా, నూరుల్లా, మరదల్ రషీద్, టీఎంసీ గంగులయ్య, మెప్మా సీఓలు, ఆర్పీలు మరియు మహిళలు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న ఎక్సైజ్ సీఐ కి ఘన సన్మానం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** తనకల్లు ఎక్సైజ్ సీఐ గా విధులు నిర్వ హిస్తున్న మారుతి రావు రాయదుర్గం చెక్ పోస్ట్ కు బదిలీ అయ్యారు. మంగళ వారం బదిలీపై వెళ్తున్న సిఐ ను వైన్ షాప్ యజమానులు మంగళవారం ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్సైజ్ సీఐ మారుతి రావు తనకల్లు ఎక్సైజ్ పరిధిలోని నల్లచె రువు, ఓడిసి, అమడుగూరు మండలాలలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహిం చారన్నారు. ఈ కార్యక్రమం లో నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన రామ్ ప్రసాద్, ఎస్ఐ లు తిప్పేస్వామి, జిలాన్ భాష, మండ ల తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్, గాలివీటి రమణ నాయుడు, మండల తెలుగు యువత నాయకులు పులికంటి నరసింహులు, షేక్ మహబూబ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పురం బిజెపి నాయకులు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** తిరుపతిలో రాష్ట్ర అధ్యక్షుడుని మర్యాద పూర్వకంగా బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకులు కెవి చలపతి కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నీ మరియు కార్యకర్తలలో నూతన ఉత్సాహం నింపడానికి "సారథ్యం" అనే కార్యక్రమంతో కార్యకర్తల వద్దకు వచ్చి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పివియన్ మాధవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువాతో సన్మానించి మీ పర్యటన, మీ స్ఫూర్తి మరియు మీ మార్గదర్శం మా అందరికీ ఆదర్శ మార్గమని శ్రీ సత్యసాయి పార్టీ స్థితిగతులు గురించి మరియు ప్రత్యేకంగా హిందూపురం రాజకీయాల గురించి భారతీయ జనతా పార్టీ ఓబీసీ రాష్ట్ర నాయకుల కె.చలపతి, తిరుపతి జిల్లా ఇంఛార్జి పి.డి పార్థసారథి రాష్ట్ర అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లనట్లు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకుందాం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో స్థానిక ఎంజీఎం క్రీడా మైదానంలో ఆగస్టు 15వ తేదీన జరగబోవు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మునిసిపల్ కార్యాలయంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశానికి మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల ఆగస్టు 15వ తేదీన స్థానిక ఎంజీఎం క్రీడా మైదానంలో జరగబోవు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరూ కలిసి ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశ సమైక్యతను, సమగ్రతను, దేశ భక్తిని పెంచుకొనే విధంగా ఒకే వేదికపైన ఈ కార్యక్రమంను ఘనంగా నిర్వహించాలని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు అందరూ వారి స్కూల్ యూనిఫామ్ తో పాల్గొని, వారితో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గంగప్ప, ప్రధానోపాధ్యాయులు రంగనాయకులు, శ్రీనివాసులు, పిడి లోకనాథ్, టీఎంసీ గంగులయ్య, అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలి

### పట్టణ సీఐ నగేష్ బాబు



**మడకశిర మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలోని బేగార్లపల్లి గ్రామంలో మంగళవారం పట్టణ సిఐ నగేష్ బాబు తన సిబ్బందితో కలిసి కార్డ్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అనుమానితుల ఇళ్ల వద్ద గుట్కా, మట్కా అదేవిధంగా కర్ణాటక మద్యం అక్రమ అమ్మకాలపై సోదాలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ సీఐ నగేష్ బాబు మాట్లాడుతూ, ప్రజలు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. గుట్కా, కర్ణాటక మద్యం అమ్మకాలు అదేవిధంగా మట్కా వంటి చెడు కార్యకలాపాల వలన కలిగే అనర్థాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ తాగునీటి సమస్యపై కూటమి ప్రత్యేక శ్రద్ధ

- తాగునీటి సమస్య ఎక్కడ తలెత్తకూడదు
- మంత్రి సత్య కుమార్ యాదవ్
- ప్రజల అవసరాలే మంత్రికి మొదటి ప్రాధాన్యం హరీష్ బాబు



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో త్రాగునీటి సరఫరా సమస్యపై రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించారు. పట్టణ ప్రజలు ఇబ్బందులు పడకుండా నీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏ.డి., ఈ.ఈ., ధర్మవరం మున్సిపల్ కమిషనర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లను స్వయంగా పార్నపల్లి డ్యాం వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. మోటర్లు, వాటి వైరింగ్, మరియు సాంకేతిక లోపాలను సమీక్షించారు. అక్కడ గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించారు. ముఖ్యంగా మోటర్లకు సంబంధించిన సాంకేతిక లోపాలను తొలగించి, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేసి, పట్టణ ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీరు అందించేలా తక్షణం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ మంత్రి స్పష్టమైన మార్గదర్శకత్వంతో తక్షణమే చర్యలు తీసుకోవడం వల్ల, పట్టణానికి నిరంతరాయంగా నీటి సరఫరా కొనసాగించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు అభివృద్ధి కోసం కృషి చేసే నాయకుడు మన సత్య కుమార్ యాదవ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, డి.ఈ. వీరేష్, ఈ.ఈ. సాయి కృష్ణ, ఏ.డి. నరసింహారెడ్డి, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబులేసు, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిశే సుధాకర, మాధవరెడ్డి, తాడిమర్రి మండల అధ్యక్షులు రామ్మోహన్, బిజెపి పట్టణ అధ్యక్షులు చంద్ర,రూరల్ అధ్యక్షులు చంద్ర, అంబటి సతీష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటి సమస్యపై మంత్రి సత్వర చర్యలు

- ప్యాదిండి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద నిల్వ నీరు తొలగింపు
- కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో గత రెండు రోజులుగా కురిసిన ఏకధాటి వర్షాల కారణంగా అనేక రహదారులపై వర్షపు నీరు నిల్వ ఉండి, ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ తక్షణమే స్పందించారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసి, పట్టణంలోని నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక మోటార్లను ఏర్పాటు చేసి వర్షపు నీటిని పంపింగ్ ద్వారా తొలగించే చర్యలు చేపట్టేలా ఆదేశించారు. ముఖ్యంగా, ప్యాదిండి వద్ద రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద భారీగా నిలిచిన వర్షపు నీరు కారణంగా కాలనీ వాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న మంత్రి గారు, అక్కడ కూడా మున్సిపల్ సిబ్బందిని అత్యవసరంగా హిటాచీలు, మోటార్లు అమర్చి నీటిని తొలగించేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా, రైల్వే అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి, ఆ అండర్ ప్యాసేజ్ బ్రిడ్జ్ వద్ద తరచుగా ఎదురయ్యే నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడానికి తగిన చర్యలు వెంటనే ప్రారంభించాలని సూచించారు.

# గోరంట్లలో హర్ ఘర్ తిరంగా ర్యాలీకి విశేష స్పందన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీకి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా జాతీయ జెండాలు బ్యానర్లు చేత పట్టుకొని భారత మాతకు జై అంటూ పెద్ద ఎత్తున పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు హర ఘర్ తిరంగ ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటి పైనా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ తత్వాన్ని, ప్రతి భారతీయుడు చాటాలన్నారు. స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తిని స్వాతంత్య సమరయోధుల సేవలను గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరేంద్ర కుమార్, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, బిజెపి మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, గిరిధర్ గౌడ్, సుబ్బరాయుడు, ఉమర్ ఖాన్, అజ్మతుల్లా, సోము శేఖర్, నరసింహులు, సింగిల్ విండో పాలసముద్రం అధ్యక్షులు బెల్లల చెరువు చంద్ర, మాజీ సర్పంచులు నరేష్, నీడిమామిడిపు, వేణు, రాయల్ వద్దెర సంఘం నాయకుడు సినపల్లి రవి, ఆగిశం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బత్తలపల్లిలో హర్ ఘర్ తిరంగా



**ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని హరీష్ బాబు పిలుపు. విద్యార్థుల ర్యాలీతో బత్తలపల్లి మారుమోగిన వందే మాతరం నినాదాలు.**

**బత్తలపల్లి మేజర్ న్యూస్ :–** మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలతో, ఈరోజు ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్ నాయకత్వంలో నిర్వహించగా, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడం ద్వారా దేశభక్తిని, జాతీయ ఐక్యతను ప్రతిబింబించాలి. ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీ విజేత హై స్కూల్, విజ్ఞాన భారతి స్కూల్, శ్రీ జ్యోతి హై స్కూల్, విద్యాధర హై స్కూల్ విద్యార్థులు పాల్గొని, మండల కేంద్రంలో ఘనంగా దేశభక్తి ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు చేతుల్లో జాతీయ పతాకాలతో, దేశభక్తి నినాదాలతో ఊరంతా ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించగా, ప్రజలు ఆత్మీయంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని, వందే మాతరం, జయహింద్ నినాదాలతో ప్రాంగణాన్ని మార్మోగించారు. జాతీయ పతాక ప్రదర్శన, దేశభక్తి గీతాలతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబులేసు, బిజెపి బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్, శ్రీ విజేత హై స్కూల్ కరస్పాండెంట్ వెంకట్రాముడు విజ్ఞాన భారతి హై స్కూల్ కరస్పాండెంట్ వెంకటకృష్ణ శ్రీ జ్యోతి హై స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీ నారాయణ విద్యాధరి హై స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మి, బిజెపి నాయకులు అంబటి సతీష్, ఆకులేటి వీరనారప్ప, సురేంద్ర నాయుడు, బిల్లే శ్రీనివాస్, జనసేన నాయకులు రవి, తదితర నాయకులు పాల్గొన్నారు

# తాడిమర్రిలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బిజెపి అధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ జరిగింది. నాయకులు అంబటి సతీష్, ధర్మవరం అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి, మండల కన్వినర్ దేవర రాము , అధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో విద్యార్థులు, యువకులు, రాజకీయ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ ప్రధాన రహదారుల గుండా సాగింది. ఈ సందర్భంగా అంబటి సతీష్ మాట్లాడుతూ, స్వాతంత్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రమణ , ప్రధాన కార్యదర్శులు ఆర్వేటి ఆనంద్, భాస్కర్ నాయుడు ,మండల నాయకులు వన్నూర్ రెడ్డి ,బిల్లే చంద్ర మోహన్ , గంగాధర్, ఓబిలేసు ,చంద్ర ,గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన గ్రంథాలయంలో గ్రంథాలయ శాస్త్రి పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ 133వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. తదుపరి గ్రంథాలయమునకు రంగనాథం చేసిన సేవలను గ్రంథాలయ అధికారిని కొనియాడారు. ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాము, సరస్వతమ్మ, రమణ నాయక్, గంగాధర్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

- ప్రిన్సిపాల్ సురేష్ బాబు




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అద్వైర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ధర్మవరం నందు స్కిల్ హబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ జె.వి సురేష్ బాబు, టిపిఓ బి బాల జోషి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బి హరి కృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో ఈ నెల 14నుండి ఎం ఐ ఎస్ డేటా అనాలసిస్ట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనే కోర్సును ప్రారంభించడం జరుగుతుందని ఇందుకు 10వ తరగతి, ఇంటర్ పాస్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ మరియు డిగ్రీ (బి ఎ అండ్ బీకాం) చేసి ఆసక్తి కల్గిన యువతీ యువకులు నమోదు చేసుకోవలసిందిగా తెలిపారు. తదుపరి వివరాలకు 9182288465 నంబర్లకు లేదా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యందు నేరుగా సంప్రదించవలసినది గా తెలిపారు. శిక్షణ అనంతరం వీరికి ఉద్యోగం అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా వారు తెలిపారు.

## పుట్లూరు మండల టీడీపీ నేతకు నామినేటెడ్ పదవి



**పుట్లూరు,మేజర్ న్యూస్ :**పుట్లూరు మండలంనకు చెందిన ప్రకాష్ నాయుడుకురాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియలో భాగంగా తాజాగా 31 పదవుల జాబితాను విడుదల చేసింది. శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలం ఏ.కొండాపురం గ్రామానికి చెందిన ప్రకాశ్ నాయుడును మాంసం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. గత టీడీపీ ప్రభుత్వంలోనూ ఆయనకు ఇదే పదవి వరించింది. మళ్లీ అవే బాధ్యతలు ఇవ్వడం విశేషంగా నిలుస్తోంది.

## దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం అందించిన డా బివి సుబ్బారావు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎల్పిసేపురం, మిగతా కాలనీ లలోని పేద ఆర్యవైశ్య కుటుంబాలలో దురదృష్టవశాత్తు ఎవరైనా మృతి చెందితే వారి దహన సంస్కారాల కోసం ఆ కుటుంబాలకు శ్రీ వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ చేయూతనిస్తోంది. ఇందులో భాగంగా ధర్మవరం చిన్న పిల్లల ఆసుపత్రి డాక్టర్ బి వి సుబ్బారావు అండ్ సన్స్ వారు ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా 5000 రూపాయల నగదును వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ వారికి అందజేశారు. అదేవిధంగా మరొక దాత వి ఆర్ సి గుప్తా అండ్ డాటర్స్ వారు కూడా ఈ ఆర్థిక సహాయాన్ని అందించారని వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సత్రశాల నారాయణశెట్టి, ఉపాధ్యక్షుడు జయంతి అమర్నాథ్ తెలిపారు. ఆర్యవైశ్యులకు వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ ఎప్పుడూ కూడా అండదండలుగా ఉంటుందని తెలిపారు. అనంతరం వాసవి స్వచ్ఛంద సేవా సంస్థ వారు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో బిజెపి నాయకులు హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేపట్టారు. మంగళవారం పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. సమాజంలో ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశభక్తిని చాటి చెప్పేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేద్దామని బిజెపి అధికార ప్రతినిధి, తిరంగా ర్యాలీ టౌన్ ఇంచార్జ్ జ్యోతి ప్రసాద్ పిలుపునిచ్చారు. బిజెపి పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, కో ఇంచార్జ్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, పట్టణ ప్రజలు విద్యార్థులతో కలిసి హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో మానహారంగా ఏర్పడి హర్ ఘర్ తిరంగా ఉద్దేశం గురించి వివరించారు. 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలో సందర్భంగా ఆగస్టు 2 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి భారత స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని నింపడానికి, స్వాతంత్రం కోసం పోరాడిన ఆ మహానుభావుల స్మరించుకోవడం కోసం వారి త్యాగాలను భవిష్యత్తు తరాలకు తెలియజేయడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొండమరాజు, కత్తి రాజారెడ్డి, బాలగంగాధర్ పట్టణ ప్రజలు విద్యార్థులు పుర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంలో పాము



నల్లచెరువు, మేజర్ న్యూస్ : ఇంటి బయట పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనంలో పాము ఉన్న సంఘటన చోటు చేసుకుంది. మండల కేంద్రంలో నివాసముంటున్న గుత్తాప్రసాద్ తన ద్విచక్ర వాహ నాన్ని సోమవారం రాత్రి ఇంటి బయట పార్కు చేసారు. మంగ ళవారం ఉదయం బైకును స్టార్ట్ చేస్తుండగా బైకు డూమ్ నుండి పాము తల బయటకు కనిపించడంతో వాహనదారుడు అప్రమత్తమై సునా యాసంగా తప్పించు కున్నారు. చుట్టు పక్కల వారు సాయంతో పామును బైక్ నుండి తీసి వేశారు. ముందుగా గమనించారు కాబట్టి ఎటువంటి ప్రమాదం జరగలేదని ఊపిరి పీల్చుకున్నారు.

## నులిపురుగుల నివారణకై విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేత

### ఎం జె పి గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్.



గుడిబండ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని మహాత్మా జోతిబా పులే బాలికల గురుకుల కళాశాల లో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ0 సందర్భంగా ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ప్రిన్సిపాల్ ప్రసాద్ ఆధ్వర్యంలో, ఆరోగ్య సిబ్బంది విద్యార్థినిల చేత మాత్రలను మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రిన్సిపాల్ లలిత, ఆరోగ్య సిబ్బంది సరితబాయి, స్టాఫ్ నర్స్ గీత మరియు అధ్యాపకులు అనురాధ, శ్రీనివాసులు, శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠ శాలలును వైద్యాధి కారిని కల్పనా రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల యందు మధ్యాహ్నం భోజనం, వంటశాలను పరిశీలించారు. అనం తరం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. రక్తహీనత పట్ల పాటించవలసిన నియమాలను, ఆల్బెం డజోల్ మాత్రల ఆవశ్యకతను సంపూ ర్ణంగా వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతలను పాటిం చాలని, విద్యార్థినీ యులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలని ప్రైవేటు పాఠశాల యాజమా న్యాలకు సూచిం చారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తోపాటు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధానికి సహకరించండి.

### - వ్యాపారస్తుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, కమిషనర్ పగడాల జగన్నాథ్.



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక నగర పంచాయతీ పరిధిలో ఆగస్టు 15 నుండి అమలు చేయనున్న సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధానికి పట్టణంలోని వ్యాపారస్తులు అందరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం పట్టణంలోని పలు వ్యాపారస్తులు, దుకాణదారులతో అదే విధంగా వీధివిక్రయదారులతో సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు మాట్లాడుతూ,, ఆగస్టు 15వ తేదీ నుండి పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నందున ప్రత్యామ్నాయంగా జ్యూట్ బ్యాగులు, పేపర్ కప్పులు, గుడ్డ సంచులను తదితర ప్రత్యామ్నాయ సంచులను వినియోగించాలని తద్వారా పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చునని ఆయన తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ, ఆగస్టు 15 నుంచి ప్లాస్టిక్ కవర్లు, కప్పులు, ప్లేట్లు వినియోగించిన, నిలువ ఉంచుకున్న, అమ్మిన కొన్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారి పైన 5000 రూపాయల జరిమానా కూడా విధిస్తామని కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. ఈ సమావేశంలో వ్యాపారస్తులు పారిశుధ్య సిబ్బంది, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పొజిషన్ సర్టిఫికెట్ తప్పని సరి..



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండలంలో ఇళ్ల మంజూరు కోసం ధరఖాస్తు చేసుకున్న వారు తప్పని సరిగా పొజీషన్ సర్టిఫికెట్ ను గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో అందజేయాలని హౌసింగ్ ఏఈ రాజేంద్ర తెలిపారు. ఈ మేరకు ఇప్పటి వరుకు మండల వ్యాప్తంగా దాదాపు 1500 మంది ఇళ్ల కోసం ధరఖాస్తు చేసుకోగా అందులో 200 మంది దాక రిజిస్ట్రేషన్ డాక్యు మెంట్స్ ఉన్నాయని అన్నారు. సుమారు 1300 మంది పొజి షన్ సర్టిఫికెట్ లు కార్యాలయంలో అందజేయల్సి ఉంద న్నారు. వీటికోసం తహశీల్దార్ కార్యాల యంను సంప్రదిం చాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన వారు కేవలం 400 మంది మాత్రమే ఉన్నట్లు తెలిపారని అన్నారు. పొజిషన్ కు అప్లేచే సుకున్న వారికి సర్టిఫికెట్ లు మంజూ రు చేయాలని, మిగిలిన వారు అప్లే చేసుకునేలా ఈ పని త్వరతగితిన పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారని, ఈ మేరకు విషయాన్ని డిప్యూటీ తాసిల్దార్ జగన్నాథ్ కు తెలియజే శామన్నారు. దరఖాస్తుతో పాటు అందుకు అవసరమైన డాక్యుమెంట్ లు అన్ని కార్యాలయంలో సమ ర్పిస్తేనే లబ్ధిదారులకు న్యాయం చేయగలని సూచించారు.

## సామూహిక వరలక్ష్మీ వ్రతం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దీన్ని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళ వారం మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు, అరుణ దంప తుల సహకారంతో సామూహిక వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. పండితుల వేదమంత్రాలు, వర లక్ష్మీ వ్రతం విశిష్టత, భక్తి భజనలతో కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. భక్తాదులు గ్రామ స్తులు అధిక సంఖ్యలో హాజరై సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొని తీర్థ ప్రసా దాలు అందుకు న్నారు. మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ అంజనప్ప, నాసు నరసింహులు, అర్చకులు నాగరాజు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగుర వేయాలి

### హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : భారత స్వాతంత్ర దినోత్సవం సంద ర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని ఎంపీడీవో రఘునాథ్ గుప్తా అన్నారు. మంగళ వారం హర్ గర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ కూడలి వరకు విద్యార్థినులతో కలిసి జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ ర్యాలీగా చేస్తూ.. మానవ హారాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీవో రఘునాథ్ గుప్తా మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి భారతీయుడు ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ సమైక్యతను చాటాలని కోరారు. ప్రతి పౌరుడికి దేశం పట్ల ప్రేమ, గౌరవం, దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలని, జాతీయ జెండాతో మనకున్న సంబం ధాన్ని వ్యక్తిగతమైన. హృదయపూర్వక సంబంధంగా మార్చు కోవాలన్నారు. ఎంతో మంది మహాను భావుల త్యాగఫలమే నేటి స్వాతంత్రం అని, దేశ సమగ్రతను, విలు వలను కాపాడు కుంటూ సరైన మార్గం లో యువత ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తిరుపాల్ నాయక్, ఈ ఓ ఆర్ డి శకుంతల, కార్యదర్శి నరేష్, వ్యాయామ ఉపాధ్యా యులు షఫీ, గౌస్ ఖాన్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 89 మంది యువతి యువకుల ఎంపిక..




పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఎంప్లాయిమెంట్, సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో 89 మంది యువతీ యువకులు ఎంపికైనట్టు నైపుణ్య అభివృద్ధి అభివృద్ధి ప్లేస్మెంట్ అధికారి తేజ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని మంగళకర డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి 10 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళా కు సుమారు 165 మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 89 మంది వివిధ కంపనీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు, నైపుణ్యాభివృద్ధి ఫైనాన్స్ ఆఫీసర్ శివ ప్రసాద్, సీడాప్ జాబ్ కోఆర్డినేటర్ ఆంజనేయులు, కళాశాల సిబ్బంది హజరయ్యారు ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు మరియు నిరుద్యోగులను మంగళకర డిగ్రీ కళాశాల మేనేజింగ్ ట్రస్టీ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆర్య ప్రకాష్,ఏవో జయచంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్ బాబు అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## 600 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ



లేపాక్షి, మేజర్ న్యూస్ : భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి మండలం స్థాయిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించి, దేశ భక్తి చాటాలని ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగరవేసి ఒక పండుగలాగా జరుపు కోవాలని సూచిం చడం జరిగింది. అలాగే జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి ఆదేశాలతో మంగళ వారం లేపాక్షి మండల బిజెపి అధ్యక్షులు ఎం నరసింహమూర్తి ఆధ్వర్యంలో లేపాక్షి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బడబాగ్ని అమర్ దేవేంద్ర విచ్చేయడం జరిగింది. 600 అడుగుల పొడవైన జాతీయ జెండాతో ఓరియంటల్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, గురుకుల స్కూల్ విద్యార్థులు, లేపాక్షి సబ్ ఇన్స్పెక్టర్ నరేంద్ర, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యా యులు భారతీయ జనతా పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ మండల కన్వీనర్ ఈ. ఆదిమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణ, మండల ఉపాధ్యక్షులు ఆనం దప్ప, శేఖర్, యువ మోర్చా మండల అధ్యక్షులు బి రాజు, యువ నాయకులు అవినాష్ రెడ్డి, సీనియర్ నాయకులు శివ దత్తు రెడ్డి, గోవింద్ రెడ్డి, నీరు గంటి అంజి, రవిశంకర్, నాగరాజు, శ్రావణ్ కుమార్, అరవింద్, ఉపాధ్యాయులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# జిల్లాలో మావోయిస్టుల డంపు స్వాధీనం

**ఆత్మకూరు మండలం వేపచెర్ల అటవీ ప్రాంతంలో లభ్యమైన భారీ డంప్**
**మావోయిస్టుల కదలికలపై అనుమానాలు**
**విచారణ ప్రక్రియను ముమ్మరం చేసిన పోలీసులు**



**అనంతపురం, మేజర్ న్యూస్,** జిల్లాలో మావోయిస్టుల కదలికలపై ప్రస్తుతం తీవ్రమైన చర్చా కొనసాగుతోంది. జిల్లా కేంద్రం సమీపంలోని రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని వేపచెర్ల వేపచెర్లతాండ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు సంబంధించిన భారీ డంపును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అంశానికి సంబంధించి ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది. డంపు సోమవారం సాయంత్రం బయటపడింది. అయితే ఈ అంశానికి సంబంధించి వివరాలను పోలీసులు వెల్లడించలేదు. సామాజిక మాధ్యమాల ద్వారా సోమవారం రాత్రి విషయం బయటపడడంతో జిల్లా ఎస్పీ సోమవారం అర్ధరాత్రి డంప్ వివరాలను వెల్లడించారు. వీటిలో ప్రధానంగా 90 డిటోనేటర్లు, 9 ఎంఎం రౌండ్లు 70... ఐరన్ బాల్స్ 20 మరియు వైట్ రబ్బర్ ఖాళీ కాక్స్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఆత్మకూరు మండలం వేపచర్ల సమీపంలోని కొండగుట్ట ప్రాంతంలో పేలుడు పదార్థాలు ఉన్న ఈ డంప్ ను కనుగొని సీజ్ చేసిన ఎస్సై జి.లక్ష్మణరావు అని ఆయన తెలిపారు.

**జిల్లాలో ఒక్కసారిగా ఉలిక్కిపాటు..**

జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలోని ఆత్మకూరు మండలం వేపచెర్ల గ్రామ







సమీపంలోని అటవీ ప్రాంతంలో భారీ మొత్తంలో మావోయిస్టుల డంపు స్వాధీనం అవడంపై సర్వత్ర చర్చ కొనసాగుతోంది. ఈ అంశానికి సంబంధించి జిల్లాలో ఒక్కసారిగా ఉలిక్కిపాటు మొదలయ్యింది. వేపచెర్ల గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ పొలంలో టమోటా నారును ఇత్తేందుకు సదరు రైతు పొలం నాటుతున్న సమయంలో ఓ బకెట్ బయటపడింది. దానిని గమనించిన రైతు సమాచారాన్ని పోలీసులకు అందజేశారు. అయితే సంఘటన స్థలానికి చేరుకున్న ఆత్మకూరు పోలీసులు ఈ అంశానికి సంబంధించి సమగ్ర విచారణ చేశారు. ఇందులో భాగంగా కేవలం ఒక్క డబ్బ మాత్రమే లభించడంపై పలు అనుమానాలను వ్యక్తం చేసిన పోలీసులు మరో డంపు ఏదైనా ఉందా అని సమగ్ర విచారణ చేశారు. ప్రధానంగా మావోయిస్టుల కదలికల నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో కూం బింగ్ నిర్వహించే సమయంలో మావోయిస్టులు కేవలం ఒక ప్రాంతంలో మాత్రమే డంపు చేయకుండా రెండు మూడు ప్రదేశాలలో వాటిని డంపు చేయడం ఆనవాయితీగా ఉంటుంది. . అయితే వారికి ఎలాంటి ఆనవాళ్లు లభించకపోవడంతో మరింత లోతుగా విచారణ చేస్తున్నట్లు వెల్లడించారు. చుట్టుపక్కల ప్రాంతాలలోని ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. మావోయిస్టులో కదలికలు మరోసారి జిల్లాలో కలకలం రేపిన నేపథ్యంలో జిల్లాలో ఏమి జరుగుతుందని ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో వారి కదలికలు మొదలయ్యాయి అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
విడపనకల్లు, వజ్రకరూరు,

# ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చు

**-వ్యవసాయ సహాయ సంచాలకులు అల్తాఫ్ అలీ ఖాన్**





**రాప్తాడు మేజర్ న్యూస్ :** రైతులు ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని దీని ద్వారా భూమి సారవంతం అవుతుందని వ్యవసాయ సహాయ సంచాలకులు అల్తాఫ్ అలీ ఖాన్ రైతులకు సూచించారు . మండల పరిధిలోని గాండ్లపర్తి కొత్తపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ సిబ్బందికి, రైతు సేవ కేంద్ర సిబ్బందికి జీరో బేస్ నేచురల్ ఫార్మింగ్ పై శిక్షణ తరగతులను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ సహాయ సంచాలకులు అల్తాఫ్ అలీ ఖాన్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు వ్యవసాయ విస్తరణాధికారులు అందరు మీ గ్రామాలలో ఈ ఏటీఎం మోడల్స్ చాల బాగా రైతులకు తెలియజేసి దీని యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి రైతులతో వేయించవలసిందిగా తెలియజేశారు రైతు తన సొంత కాళ్ళ మీద నిలబడి ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లో అయినా ఈ పద్ధతిలో రైతులు పంటలు పండించుకొనచో ఖచ్చితంగా దిగుబడి మంచి దిగుబడి సాధించవచ్చు అని తెలియజేశారు అలాగే విజిట్ తర్వాత ఆత్మ పిడి పద్మలత మాట్లాడుతూ మట్టి శాంపుల్స్ ప్రతి రైతుకు చేయించి వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి వాటి యొక్క రిజల్ట్స్ కాపీని కూడా అంద జేయవలెనని సూచించారు . అలాగే ప్రతి పంటలో కూడా తెగుళ్ల పురుగులు ఎప్పటికప్పుడు గమనించి రైతుకు తెలియజేసి వాటికి సంబంధించిన పురుగుమందులను వాడించి అధిక దిగుబడులు రావడానికి కృషి చేయాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల వ్యవసాయ అధికారులు వెంకట్ కుమార్ , సాయి లక్ష్మీ , శుభకర్ శ్యాంసుందర్ రెడ్డి ,విజయ్ జ్యోతి కుమార్ కృష్ణ చైతన్య , అలాగే వ్యవసాయ విస్తరణ అధికారులు బి ముం ళీకృష్ణ, మల్లికార్జున అలేఖ్య భాగ్యశ్రీ, అక్కమ్మ, నగేష్ సుజిత రంజిత రాణి శ్రీ వాణి జడ్పియన్ఎఫ్ స్టాఫ్ రవీందర్ రెడ్డి దేవి మరియు రైతులు పాల్గొన్నారు .

# స్వాతంత్ర్య దినోత్సవం రోజున పరేడ్ సమర్థవంతంగా నిర్వహించండి

**సాయుధ పోలీసు బలగాల పరేడ్ సాధనను పరిశీలించిన జిల్లా ఎస్పీ**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో ఆగస్టు 15 వ తేదీన నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పరేడ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ .జగదీష్. ఆదేశించారు. పంద్రాగస్టు రోజున నిర్వహించే పరేడ్ కోసం పోలీసు సాయుధ బలగాలు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో సాధన చేస్తున్నాయి. జిల్లా ఎస్పీ సాయుధ బలగాల పరేడ్ సాధనను మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా సాయుధ బలగాల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. ఆతర్వాత పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి సాయుధ బలగాలను నిశితంగా పరిశీలించారు. పంద్రాగస్టు రోజున సమర్థవంతంగా పరేడ్ నిర్వహించేందుకు అవసరమైన మెళకువలు, సూచనలు చేశారు. ఏ.ఆర్ సాయుధ పోలీసు బలగాలతో పాటు డాగ్ స్క్వాడ్ మరియు ఎన్ సి సి విద్యార్థులు సాధన చేశారు. జాతీయ సమైక్యత, దేశభక్తి భావం వెల్లువిరిసేలా, నలుదిశలా వ్యాపించేలా పరేడ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీతో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఆర్ ఎస్ ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

# డిఫెన్స్ పరిశ్రమ ఏర్పాటుకు త్వరితగతిన పనులు చేపట్టండి

**- మడకశిరలో మరిన్ని భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయండి.**
**- కేంద్రమంత్రి కుమారస్వామికి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు విజ్ఞప్తి.**



**మడకశిర, మేజర్ న్యూస్:** మడకశిర నియోజకవర్గానికి శాంక్షన్ చేసిన డిఫెన్స్ పరిశ్రమకు వీలైనంత త్వరగా శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కేంద్ర భారీ ఉక్కు, పరిశ్రమలశాఖ మంత్రి హెచ్.డి.కుమార్ స్వామిని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు కోరారు. ఢిల్లీలో పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం కేంద్రమంత్రి కుమార స్వామిని ఎం.ఎస్.రాజు తో పాటు అనంత పురంజిల్లా ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్ర బాబు, దగ్గుబాటి వెంకటప్రసాద్ కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, బెంగళూరు విమానాశ్రయానికి కేవలం 2గంటల ప్రయాణం దూరంలోనే మడకశిర నియోజకవర్గం ఉందని కేంద్రమంత్రికి ఎం.ఎస్.రాజు వివరించారు. భారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు మడకశిర నియోజకవర్గం, ఆగళి మండలంలో అనువైన భూములు పెద్దమొత్తంలో ఉన్నాయని, వాటిలో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన చొరవ తీసుకోవాలని కోరారు. మడకశిర నియోజకవర్గానికి అందుబాటులో అంతర్జాతీయ విమానాశ్రయం, 4వే రోడ్ లైన్లు ఉన్నాయని తెలిపారు. డిఫెన్స్ పరిశ్రమను వీలైనంత త్వరగా ప్రారంభించడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కేంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు. త్వరలోనే డిఫెన్స్ పరిశ్రమకు శంకుస్థాపన చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని కేంద్రమంత్రి కుమారస్వామి ఎమ్మెల్యేలకు సూచించారు.

# పంట నష్టపరిహారం సొమ్ము విడుదల

**- జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమామహేశ్వరమ్మ**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫజల్ బీమా యోజన పథకం ద్వారా దిగుబడి ఆధారిత పంటల బీమా సంబంధించి ఫ్యూచర్ జనరిక్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా రబీ -2022-23, ఖరీఫ్ 2023, రబీ 2023-24 , ఖరీఫ్ 2024 కు సంబంధించిన పంట నష్టపరిహారం విడుదలైనట్లు జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమామహేశ్వరమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లాలో వివిధ పంటలకు సంబంధించి వివిధ సీజన్లకు రూ .77.49 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ డబ్బు రైతుల ఖాతాల్లోకి బీమా కంపెనీ పది రోజుల్లో జమ చేయడం జరుగుతుందని, ఆ తర్వాత మిగిలిన వివరాలను వెల్లడిస్తామని తెలిపారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ



**- ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని హరీష్ బాబు పిలుపు.**

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు, మంత్రి సత్తి కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు పేర్కొన్నారు. మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో, రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, పోతుకుంట గ్రామ సర్పంచ్ అంగజల నాగవేణి అధ్యక్షతన, అంగజల రాజశేఖర్ సహకారంతో, మంగళవారం పోతుకుంట గ్రామంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ చేపట్టారు. గ్రామ వీధులలో పిల్లలు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొని, చేతుల్లో జాతీయ పతాకాన్ని ఊపుతూ దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ు ప్రతి భారతీయుడి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయడం ద్వారా దేశభక్తిని, జాతీయ ఐక్యతను ప్రతిబింబిద్దాం. జెండా కేవలం ఓ వస్తువు కాదు, అది మన స్వాతంత్ర్యం, త్యాగం, గౌరవానికి ప్రతీక. ప్రతి పౌరుడు తన ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి, స్వాతంత్ర్య వేడుకలలో భాగస్వామ్యం కావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ యంపీడీవో వెంకటేష్, పోతుకుంట సర్పంచ్ అంగజాల నాగవేణి, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, పోతుకుంట రాజు, మండల ప్రధాన కార్యదర్శి చంద్రమహేష్, శ్యామరావు భక్తవస్థలం, రవి, వరలక్ష్మి, జగ్గా నాగరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ

**- సంస్కృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉదారత**
**- హరీష్ బాబు.**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి, మేజర్ న్యూస్:** సంస్కృతి సేవా సంస్థ, భగవాన్ మహావీర్ వికలాంగ సహాయత సమితి ( బి ఎం వి ఎస్ ఎస్) ఆధ్వర్యంలో మంత్రి సత్తి కుమార్ యాదవ్ సహకారంతో వికలాంగుల కోసం కృత్రిమ అవయవాలు ఉచితంగా త్వరలో అందజేయనున్నట్లు మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ %–%మన మంత్రి ఎల్లప్పుడూ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కార మార్గాలు చూపిస్తారు. ఈసారి వికలాంగుల పునరావాసం కోసం అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన బిఎంబిఎస్ఎస్ సేవలను ధర్మవరం ప్రజల గడప దాకా తీసుకురావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. అదేవిధంగా ప్రపంచంలోనే అతిపెద్ద లింబ్ ఫిట్టింగ్ సొసైటీగా గుర్తింపు పొందిన బి.ఎన్.వి.ఎస్.ఎస్, ఇప్పటివరకు లక్షలాది వికలాంగులకు కృత్రిమ కాళ్లు (జైపూర్ ఫుట్), కృత్రిమ చేతులు, కర్రలు, వీల్ చైర్లు వంటి అనేక సహాయక పరికరాలను ఉచితంగా అందించిందన్నారు. ఈ సదుపాయం ధర్మవరం వికలాంగులకు కూడా అందించేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వికలాంగులు శారీరక అడ్డంకుల వల్ల వెనుకబడిపోకుండా, సమాజంలో సమాన హక్కులతో ముందుకు సాగేందుకు అన్ని విధాల సహాయం అందించనున్నారన్నారు. ఈ ఉచిత సేవలు ధర్మవరం వికలాంగులకు కొత్త ఆశలు కలిగిస్తాయి అని తెలిపారు.

# బత్తలపల్లి ఎం జె పి పాఠశాల ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి

**పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర**
**ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్**
**ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య**




**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎం జె పి మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో పేద మధ్యతరగతి విద్యార్థులకు ఆ యొక్క పాఠశాలలో సీటు కావాలంటే కచ్చితంగా మామూలు పుచ్చుకోవాల్సిన పరిస్థితి ఈ యొక్క అంశంపై కొన్ని దినపత్రికల్లో ప్రచురణ కాగా విద్యార్థి సంఘాలుగా పాఠశాల కెళ్ళి ఉపాధ్యాయులతో విద్యార్థులతో విద్యార్థులకు కొంతమంది తల్లిదండ్రులతో మేము విచారించగా ముమ్మాటికి ఇది నిజమేనని విద్యార్థుల తల్లిదండ్రులు స్పష్టం చేశారు ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకుల పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను ఉచితంగా అందించాల్సింది పోయి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా వేలకు వేలు వసూలు చేస్తున్న పరిస్థితి సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గ బత్తలపల్లి మండల కేంద్రంలోని ఎం జె పి మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల యందు నెలకొంది ఈ అంశంపై కనీసం సంబంధిత అధికారులు కానీ కూటమి ప్రభుత్వం గానీ బీసీ శాఖ మంత్రి సవితమ్మ గాని ఎవరు కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు కాబట్టి తక్షణమే ఎవరైతే పాఠశాల ప్రిన్సిపల్ గా ఉన్నారు వారు అక్రమాలకు వసూళ్లకు పాల్పడినట్లు కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తున్న కూడా కనీసం ఆ యొక్క శాఖ అధికారులు కూడా పట్టించుకోకపోవడం చాలా బాధాకరం తక్షణమే అవినీతికి పాల్పడినటువంటి పాఠశాల ప్రిన్సిపల్ ని వెంటనే సస్పెండ్ చేసి విద్యార్థుల తల్లితండ్రు లు ఇచ్చినటువంటి డబ్బులు వెనక్కి తిరిగివాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు నందకిషోర్, గుణ, ఉమాకాంత్ రెడ్డి,ఏఐఎస్బి నాయకులు గణేష్ మురళి తదితరులు పాల్గొన్నారు

# నులిపురుగుల నిర్మూలనకై అల్బెందజోల్ పంపిణి

**ప్రభుత్వ వైద్యుల పర్యవేక్షణలో విజయవంతం**



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు హరిత , గోవర్ధన్ నాయుడు పర్యవేక్షణలో మంగళవారం మండలంలోని లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మండలంలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఈ కార్యక్రమం ద్వారా నులిపురుగుల మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన వైద్యులు హరిత, గోవర్ధన్ నాయుడు స్వయంగా పర్యవేక్షించారు. మండలంలో మొత్తం 96 శాతం మందు పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, నర్సులు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు విశేష కృషి చేశారు. ప్రతి ఒక్కరికీ సరైన మోతాదులో మందు అందేలా వారు జాగ్రత్తలు తీసుకున్నారు. అల్బెండజోల్ మాత్రల పంపిణీ తర్వాత పిల్లలలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమం పిల్లలలో ఆరోగ్య స్పృహను పెంపొందించడమే కాకుండా, భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి దోహదపడుతుందని వారు తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమం




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవంను ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా బి గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ ఎస్. చిట్టెమ్మ అధ్యక్షతన నిర్వహించడ%శీ% జరిగింది అని వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం, ప్రతి సంవత్సరం ఆగస్టు 12న జరుపుకుంటారు అని తెలిపారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించడం, వారిని దేశంలో భాగస్వామ్యం చేయడం, వారి విజయాలను గుర్తించడం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ప్రపంచ సమస్యల పరిష్కారంలో యువకులను శక్తివంతులుగా చేయడానికి 1998వ సంవత్సరం నుండి అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. దీనిని నిర్వహిస్తున్న సంస్థ వరల్డ్ యూత్ ఫోరం, వియన్నా, ఆస్ట్రియా యువజన వేదికగాఅంతర్జాతీయ యువజన దినోత్సవం యువతను సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధిలో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించడం, సమస్యలపై అవగాహన కల్పించి యువత ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి, ఆరోగ్యం, వాతావరణ మార్పులు వంటి సమస్యలపైన, ప్రపంచంలో సానుకూల మార్పులు తీసుకురావడం యువకులు చేసే కృషిని ఈ రోజు గుర్తు చేసుకోవడంలో భాగం అని తెలిపారు. యువతను ప్రోత్సహించి, యువతను శక్తివంతం చేయడం, యువకుల గొంతులను వినిపించడానికి, వారి అభిప్రాయాలను తెలుసుకోవడానికి, వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించడానికి ఒక వేదిక కావడం జరిగింది అన్నారు. వారి విజయాల గురించి ప్రపంచానికి అవగాహన కల్పించబడం ఇందులో ఒక భాగమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా బి త్రివేణి, డాఎస్ షమీఉల్లా, ఎస్ పావని, వి హైమావతి, ఎస్ తాహిర్, ఎం. పుష్ప, బి ఆనంద్, జి.మీనా, జి. ధనుంజయ, తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన రాఘవేంద్ర స్వామి 39వ ఆరాధన మహోత్సవ వేడుకలు

**శ్రీ మారుతీ రాఘవేంద్ర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బత్తలపల్లి రోడ్డు శ్రీ మారుతీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో 39వ ఆరాధనా మహోత్సవ వేడుకలు ఆలయ అభివృద్ధి కమిటీ, భక్తాదులు నడుమ, వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడవ రోజు మంగళవారం అర్చకులు ఉత్తరాదన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ వారితోపాటు భక్తాదుల సహాయ సహకారాలతో నిర్వహించడం పట్ల వారు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ మూడు రోజులు నిర్వహించబడే ఆరాధనా మహోత్సవ వేడుకల్లో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డిఎస్ డబ్ల్యుఓ దామోదర్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా డి ఎస్డబ్ల్యూఓగా పదోన్నతి పొందిన అనంతపురం ఏఎస్డ బ్ల్యు ఓ దామోదర్ రెడ్డిని మంగళవారం ఆయన కార్యాలయంలో జిల్లాలోని వార్డెన్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సాంఘిక సంక్షేమ శాఖ ఉద్యోగులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డికి పుష్ప గుచ్చాలు అందజేసి శాలు వాలు కప్పి శు భాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో జిల్లాలో తనకు సహకరించిన అధికారులకు, వార్డెన్లకు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తాడిమర్రిలో మంత్రి సత్య కుమార్ కుమార్తె సంస్కృతి జన్మదిన వేడుకలు



తాడిమర్రి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో బిజెపి మండల కన్వినర్ దేవర రామోహన్ స్వగృహంలో మంత్రి సత్య కుమార్ సంస్కృతి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాయకులు అంబటి సతీష్, గంగలకుంట గోపాల్ రెడ్డి హాజరు అయ్యారు . మొదటగా వారు మంత్రి సత్య కుమార్ కుమార్తె సంస్కృతి జన్మదినం సందర్భంగా వారు బిజెపి నాయకులు కార్యకర్తలతో కలసి కేకు కట్ చేశారు. ఒకరికి ఒకరు కేకు తినిపించుకొన్నారు. అనతరం అందరికి స్వీట్స్, మిక్చరు పంపిణి చేశారు.

# రైతులు అధిక దిగుబడులు సాధించాలి

**హిందూపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి కృష్ణయ్య**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రైతులు వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని హిందూపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పొలం పిలోస్తోంది కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలం లోని గంగంపల్లి పంచాయితీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గోపిదేవరపల్లి గ్రామంలో రైతు సేవాకేంద్రాల పరిధిలో హిందూపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి కృష్ణయ్య మరియు మండల వ్యవసాయ అధికారి శంకర్ నాయక్ అద్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఖరీఫ్ సీజన్ లో ఇ – పంట ద్వారా పంట వేసిన ప్రతి రైతు ప్రతి సర్వే నెంబర్ ను నమోదు చేయించుకోవాలని తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా యూరియా ఎరువుల వాడకం, కత్తెర పురుగు నివారణ గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ పథకంలో నగదు జమకని రైతులు రైతు సేవ కేంద్రంలో గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలని, 1బి కి ఆధార్ తప్పుగా లింక్ అయిన విఆర్ఓ ను కలిసి కరెక్షన్ చేసుకోవాలన్నారు. మండలంలో ఎన్ పి సి ఐ లింక్ లేని రైతులు 303 మంది ఉన్నారని, వీరు బ్యాంకులో ఎన్ పి సి ఐ లింక్ చేసుకోవాలన్నారు, యాంత్రీకరణ లో భాగంగా డ్రోన్ స్ప్రేయర్, ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గోరంట్ల మండలంలోని రైతు సేవాకేంద్రం సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు. అనంతరం ఎరువుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఎరువులను ప్రభుత్వం కేటాయించిన ధరలలో విక్రయాలు చేయాలన్నారు. అధిక ధరలకు విక్రయించినట్లు ఫిర్యాదులు వస్తె చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు రికార్డ్స్, బిల్ పుస్తకాలు నిర్వహించాలనీ, నాణ్యమైన ఎరువులు విత్తనాలను, పురుగు మందులను రైతులకు అందించాలని, ఎరువుల దుకాణంను సందర్శించి తనిఖీలు చేశార

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – ఎస్ఐ



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరవపల్లి లో ఎస్ఐ కృష్ణవేణి అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందుతోందో, సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఆర్థిక మోసాలు జరుగుతున్నాయన్నారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే ఓటీపీలు, లింకులను క్లిక్ చేయడం వల్ల బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతున్నాయన్నారు. ఏటీఎం పిన్ నంబర్, ఓటీపీ ఎవరికీ చెప్పవద్దు. బ్యాంకు లేదా ఇతర సంస్థల పేర్లతో వచ్చే మెసేజ్‌లు, లింకులను క్లిక్ చేయవద్దు.తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దు.ఆన్‌లైన్లో ఉద్యోగాల పేరుతో వచ్చే మోసాలను నమ్మవద్దు.మీకు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.అని అదేవిధంగా ప్రస్తుతం వర్షాలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని, చెట్ల కింద, కరెంట్ స్తభాల కింద , అదేవిదంగా పాడు పడ్డ ఇళ్ళలో వుండరాదు అని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు



**విడపనకల్, మేజర్ న్యూస్ :** స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ పాలకురాలు మునెమ్మ ఆధ్వర్యంలో గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ స్వామినాథన్ జయంతిని పురస్కరించుకొని గ్రంథాలయ పాలకురాలు మునెమ్మ పాఠకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసే శ్రద్ధాంజలి ఘటించారు. గ్రంథ పాలకురాలు మాట్లాడుతూ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని భారత దేశంలో ఆగస్టు 12వ తేదీని గ్రంథాలయ అధికారుల దినోత్సవం గా జరుపుకుం టున్నట్లు తెలియచేశారు. గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ స్వామినాథన్ 1892 ఆగస్టు 12న తమిళనాడులో జన్మించినట్లు గుర్తు చేశారు. మహనీయులు గ్రంథాలయ శాస్త్రానికి చేసిన సేవలకు గుర్తుగా ఆయనను గ్రంథాలయ పితామహుడుగా పిలుస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, ఉల్లిగన్న, మారెన్న, ఆంజనేయులు, పాఠకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రశ్నలకు ఈసీఐ సమాధానం చెప్పాల్సిందే

**ఞ- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కే ఎస్ షానవాజ్**



కదిరి టౌన్, మేజర్ న్యూస్ భారత రాజ్యాంగం వజ్రాయుధం లాంటి ఓటు హక్కును దేశ ప్రజలకు కల్పించిందని అలాంటి పవిత్రమైన ఓటును బిజెపి అధి కార దాహానికి దుర్వి నియోగం చేస్తుందని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సాక్షాధారాల తో సహా నిరూపించ డం జరిగిందని, ఇందుకు కేంద్ర ఎన్ని కల సంఘం సమాధానం చెప్పాలని కదిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కే.ఎస్ శానవాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడు తూ దేశంలో దొంగ ఓట్ల చోరీతో వ్యవస్థను భ్రష్ట పట్టిస్తోందని, దొడ్డిదారిలో బిజెపి గెలుపు కోసం ఎన్నికల కమిషన్ పనిచేస్తూ ప్రజాస్వామ్యానికి కాపు కాపాడాల్సిన ఈసీఐ, ప్రధాని మోడీకి కాపు కాస్తుం దని, ఎన్నికల కమిషన్ తీరు చూస్తే మేడి పండు చందంగా ఉందని ఆరోపించారు. స్వతంత్ర వ్యవస్థ కాస్త బిజెపి చేతుల్లో కీలు బొమ్మగా మారిందని, ఆర్ఎస్ఎస్ లాంటి అనుబంధ సంస్థల జాబితాలో ఈసీ కూడా భాగమై ఇవాళ దేశంలో ఎన్నికల కమిషన్ అంటే ఎలక్షన్ చోర్ కమిషన్ల మారడం ప్రజాస్వా మ్యానికి ప్రమాదం అని తెలియజేశారు. డిజిటల్ ఓటరు జాబితా ఎందుకు ఇవ్వడంలేదని, సిసి టీవీ ఆధారాలు ఎందుకు నాశనం చేశారని ప్రతిపక్ష నేతలను ఎందుకు బెదిరిస్తున్నారని దేశ ప్రజలు అనుకుంటు న్నారని బిజెపికి ఎన్నికల సంఘం ఏజెంట్గా మారిందని తెలియజేశారు. ఈసీఐ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ అయితే ప్రజాస్వామ్యం ముఖ్యం అనుకుంటే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన సందేహాలకు బదులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కదిరి పట్టణ అధ్యక్షు డు అల్లబకష్, యూత్ నాయకుడు జబిఉల్లా, శ్రీనివాసులు, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు సుహేల్, తబ్రేజ్ తదితరులు పాల్గొన్నారు.

# కణేకల్ లో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



**కణేకల్, మేజర్ న్యూస్ :** కణేకల్ మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులతో కలిసి మంగళవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కురుబ తిప్పేస్వామి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 13, 14, 15వ తేదీలలో ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో, జాతీయ సమగ్రతను కాపాడుతూ స్వాతంత్ర్యోత్సవ వేడుకల్లో భాగస్వాములు కావాలనే సందేశాన్ని అందించేందుకు ఈ ర్యాలీ నిర్వహించాము అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పేస్వామి, అసెంబ్లీ కన్వీనర్ ఈరోజీ రావు, జిల్లా కార్యదర్శి అరుణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు మల్లయ్య చౌదరీ, మండల ఉపాధ్యక్షులు నూకుల నాగరాజు, మాల్యం విజయకుమార్, బూత్ అధ్యక్షుడు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శిర్పి గ్రామంలో అమృత సరోవర్..



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శిర్పి గ్రామంలో మంగళవారం అధికారులు, ప్రజలు పాల్గొని అమృత సరోవర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, తహసిల్దార్ అనిల్ కుమార్, ఈఓఆర్డి శివరంజని, ఏపీఓ మురళీకృష్ణ, నాయకులు సునీల్ ఉపాధి హామీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొని జాతీయ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం గ్రామ ప్రజలు అధికారులు ప్రతిజ్ఞ చేసి మిలిటరీ లో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులకు పూలమాల వేసి శాలువతో సన్మానించారు. అనంతరం ప్రజలు అధికారులు ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ నీటి వినియోగత ఎక్కువ అయిన కారణంగా చెరువుల నీటిని నిల్వ ఉండే విధంగా సరే చర్యలు తీసుకోవడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు నాగేంద్ర, అవినాష్, ఉపాధి హామీ కూలీలు, మెట్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ ఫైనాన్స్ లో కస్టమర్లు ను మోసం చేసి ఏడు లక్షలు వసూలు

**వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో బాధితుల ఫిర్యాదు సిఐ వెంకటేశ్వర్లు, కేసు నమోదు విచారణ.**




అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. అనంతపురం నగరంలోని శ్రీ రామ్ ఫైనాన్స్లో ఏజెంట్గా ఉన్న రవికుమార్ (35) కస్టమర్ ల వద్ద నుంచి నెల నెల కట్టాల్సిన ఈఎంఐ డబ్బులను ఏడు లక్షలు వసూలు చేసి ఆఫీసులో కట్టకుండా తన సొంత అవసరాలకి వాడుకున్నాడు. కస్టమర్లకు ఆఫీస్ నుంచి డబ్బులు కట్టాలని ఫోన్లు రావడంతో కంగు తిన్న కస్టమర్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు వన్టౌన్ సీఐ కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు

ఆ బాలుడిది హత్యా? ఆత్మహత్యా?

# అదృశ్యమైన బాలుడు మృతి





**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** మూడు రోజుల క్రితం అదృశ్యమైన గుమ్మగట్ట మండలం శిరిగేదొడ్డికి చెందిన కైలాస్ అనే 17 లక్ష్మీనరసింహస్వామి కొండకు శనివారం వెళ్లి తిరిగి రాలేదు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆలయం సమీప కొండలో మంగళవారం ఉదయం దుర్వాసన రావడంతో స్థానికులు వెళ్లి చూశారు. చెట్టుకు వేలాడుతూ కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. అదృశ్యమైన శిరిగేదొడ్డి బాలుడు కైలాస్ మృతి పలు అనుమానాలకు తావిస్తోంది. రాయదుర్గం సమీపంలోని నరసింహస్వామి కొండవద్ద చెట్టుకు వేలాడుతూ మంగళవారం ఉదయం కనిపించాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. బాలుడి మృతిపై కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేయడంతో ఆత్మహత్య చేసుకున్నాడా, హత్య చేసి ఉరివేశారా అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు.



## విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు వేసిన అధికారులు

**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు, అంగన్వాడి సెంటర్ లోని పిల్లలకు డి వార్మింగ్ మాత్రలు వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర అబ్జర్వర్ డాక్టర్ గంగాధర్ పర్యవేక్షిం చడం జరిగింది. ప్రతి విద్యార్థికి మాత్రలు వేయడం జరిగిందని, విద్యార్థుల పొట్టలో నులిపురుగులు ఉంటాయని, అవి విద్యార్థుల ఎదుగు దలను దెబ్బతిస్తా యని వాటి నివారణకై మాత్రలు వేయడం జరిగిందని వైద్యా ధికారి తెలిపారు. మండల వ్యాప్తంగా కొనసాగిన డి వార్మి మాత్రల పంపిణీ కార్యక్రమం పట్ల రాష్ట్ర పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు ఏఎన్ఎం లు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్య కర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రాధాకృష్ణ వీధి అంగన్వాడి కేంద్రం నందు మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహిం చారు. కార్యక్రమానికి కదిరి ఈసిడిఎస్ సి డి పి ఓ రాధిక ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు ఆల్బెం డజోల్ మాత్రలను వేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కదిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలోని ప్రతి అంగనవాడి కేంద్రంలోని పిల్లలకు మాత్రలను వేయడం జరిగిందన్నారు. చిన్నారుల పొట్టలో నులిపురుగులు ఉంటాయని, అవి చిన్నారుల ఎదుగు దలను శారీరక దృఢ త్వాన్ని ఎదగనివ్వ కుండా చేస్తాయని, వాటి నిర్మూలనకై ఈ ఆల్బెండ జోల్ మాత్రలను వేయడం జరుగుతోందని తెలిపారు. అలాగే ఆయా సెంటర్ల పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలకు మాత్రలు వేసేటప్పుడు చిన్నారులు టాబ్లెట్లను నమలి తినాలని, సరిగా నమలక పోతే మాత్రలు తక్కువ ప్రభావంతంగా ఉంటాయని తెలిపారు. మాత్రలు వేస్తున్న సమయంలో తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను సైతం నిజంగా ఉంచుకో వాలని ఆదేశించినట్లు సిడిపివో తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ మమత, అంగన్వాడి కార్యకర్త గంగాదేవి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్త పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ ఏడవ సెమిస్టర్ స్పాట్ అడ్మిషన్లు

### ప్రిన్సిపల్ డాక్టర్ పద్మశ్రీ




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బిఏ బిఎస్సి డిగ్రీ ఏడవ సెమిస్టర్ లో వివిధ సబ్జెక్టులలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మశ్రీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 18, 19, 20వ తేదీల్లో ఆర్ట్స్ కళాశాల సంబంధిత డిపార్ట్మెంట్లలో ఈ అడ్మిషన్లు జరుగుతాయన్నారు. 2024-25 విద్య సంవత్సరంలో రెగ్యులర్ గా ఉత్తీర్ణులైన డిగ్రీ విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం వర్తిస్తుందని ఆమె పేర్కొన్నారు.

# సైనికుడా.. వీర,,ప్రేమికుడా..

నీకు జోహార్లు.సైనికుని ప్రేమ పోరాటం...!

దేశ సరిహద్దు ప్రాంతాల్లో సరిలేరు నీకెవ్వరు!

జీవిత భాగస్వామి కోసం బంధువులే శత్రువులు!

దేశానికి కంటికి రెప్పలా కాపాడే ఆ సైనికుడికి

కష్టం వచ్చింది తన పెళ్లికి తన సిపాయి ఉద్యోగమే అడ్డంకిగా మారింది. అయినప్పటికీ ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్న

ఆ సిపాయికి అత్తమామల నుంచి బెదిరింపులు ఎదురయ్యాయి. చేసేదేం లేక జిల్లా ఎస్పీని ఆశ్రయించాడు ఆ సిపాయి.

ఈ సిపాయికి జిల్లా ఎస్పీ ఆసరాగా నిలిచి భరోసా

ఇచ్చారు, నీ వెనక నేనున్నానని ఇద్దరి, తల్లిదండ్రులతో మాట్లాడి ఒకటి చేశాడు.



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** వివరాల్లోకెళ్తే రాప్తాడు సమీపంలోని గ్రామంలో నివాసముండే శ్రీరాములు లక్ష్మీదేవి, కళ్యాణదుర్గం సమీపంలో నివాసముంటున్న సిపాయి రాజేష్, వరుసకు బంధువులు అవుతారు. సిపాయి రాజేష్ కి తన అత్తమామల కూతురుతో నాలుగు సంవత్సరాలుగా ప్రేమలో పడ్డాడు ప్రేమించి పెళ్లి చేసుకుందామన్న సిపాయికి తన ప్రేమే తనకు అడ్డంకిగా, మారింది. మేనత్త కూతురు అంటే ఎంతో ఇష్టం. సరిహద్దుల్లో కాపలా కాస్తున్న,కూడా గుండెల నిండా ఆమె కొలువు తీరింది. నాలుగేళ్ళ ,గా దేశ సరిహద్దుల్లో, విధులు.. కానీ,,మనసంతా ఇక్కడే. అత్తమామలను కలిసి బిడ్డని ఇవ్వమని అడిగాడు. తన ప్రేమ వ్యక్తం చేశాడు. అమ్మో. సైనికుడు అయితే మా అమ్మాయి కాపురానికి భద్రత ఏముంటుంది. అనే అనుమానం మామ ఇంట్లో తలెత్తింది. ఆమెనే పెళ్లాడాలని ఆ సైనికుడు, ప్రేమించిన యువతీ,,తో ప్రేమ వివాహం చేసుకున్నాడు.. పెళ్లి చేసుకున్న మరుక్షణం నుంచి అత్త మామగారు నుంచి బెదిరింపులు మొదలయ్యాయి. దేశ భద్రతలో పాలుపంచుకుంటున్న తనకు, ప్రేమించి పెళ్లి చేసుకున్న తన భార్యకు రక్షణ కల్పించాలని, అనంతపురం జిల్లా ఎస్పీని జగదీష్ ని ఆశ్రయించాడు ఆ ,అమర ప్రేమ,సైనికుడు... జిల్లా ఎస్పీ జగదీష్ వెంటనే స్పందించి, స్థానికంగా ఉన్న పోలీసులతో మాట్లాడి ఇద్దరు పెద్దలతో మాట్లాడాలని వీరి వివాహానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సర్ది చెప్పారు ఈ జంటకు బాసటగా నిలిచి మీకు ఏ ఇబ్బంది లేకుండా నేనున్నానని భరోసాఇచ్చారు.





## ఘనంగా భారతీయ జనతా పార్టీ, జనసేన ఆధ్వర్యంలో ముందస్తు పంద్రాగస్టు వేడుకలు

### 100అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ

### పాల్గొన్న బిజెపి, జనసేన, అధికారులు, విద్యార్థులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ, జనసేన ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా భారత్ మాతాకీ జై, జై జవాన్-జై కిసాన్, హర్ ఘర్ తిరంగా అంటూ నినాదిస్తూ 100 అడుగుల జాతీయ జెండాతో బెళుగుప్ప మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా మండల తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించి అధికారులు, నాయకులు మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ వారి మనసుల్లో జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని తదుపరి ప్రతి ఒక్కరు ఈ పంద్రాగస్టు వేడుకలు, స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ త్రివర్ణ పథకాన్ని వారు వాళ్ళ ఇంటిపై ఎగరవేయాలని బిజెపి, జనసేన నేతలతో పాటు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది మరియు మండల అధికారులు ప్రజలకు తెలియజేశారు. అనంతరం అందరూ కలిసి భారత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చివరిగా జాతీయగీతం ఆలపించారు. తదుపరి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహిళ మోర్చా జిల్లా నాయకురాలు దగ్గుబాటి సౌభాగ్య, తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏఎస్ఐ రాందాస్, ఈవో ఆర్ డి శివరంజని, డిటి మధుసూదన్, ఆర్ఐ నగేష్, ఏపీవో మురళి, జనసేన మండల అధ్యక్షులు కాశంశెట్టి సుధీర్, భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు వన్నూరుస్వామి, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, భారతీయ జనతా పార్టీ నాయకులు సుంకన్న, మనోహర్, కోనంకి ఎర్రిస్వామి, హరినాథ్ గుప్తా, రామలింగ, సుబ్రహ్మణ్యం, ఎస్.నారాయణ, శ్రీరాములు, గోపాల్, ఎస్ ప్రదీప్ జనసైనికులు కమ్మర శేఖర్, తిప్పేస్వామి, రవికుమార్ నాయక్, గణేష్, అభి శ్రీ శ్రీనివాస విద్యానికేతన్, సన్ రైజర్స్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కల్గించడమే కాకుండా దాడికి పాల్పడిన వ్యక్తి అరెస్టు...

### 14 రోజుల రిమాండ్ . టూవీలర్ సీజ్




**అనంతపురం.మేజర్ న్యూస్ క్రైమ్ :** ఈనెల 7 వ తేదీన స్థానిక బళ్లారి బైపాస్ సర్కిల్ లో ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంకన్ డ్రైవ్ నిర్వహిస్తున్న సమయంలో అనంతపురం మండలం కురుగుంటకు చెందిన రంగా రాజారెడ్డి మద్యం సేవించి మోటారు సైకిల్ నడుపుతున్నట్లు బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్ధారించారు ఆ సందర్భంగా రంగా రాజారెడ్డి ట్రాఫిక్ పోలీసులపై దాడికి పాల్పడి విధులకు ఆటంకం కల్గించాడు అక్కడ విధుల్లో ఉన్న అనంతపురం ట్రాఫిక్ పోలీస్ భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక నాల్గవపట్టణ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కల్గించడమే కాకుండా దాడికి పాల్పడిన రంగా రాజారెడ్డిని అరెస్టు చేసి గౌరవ కోర్టు ఉత్తర్వులు మేరకు14 రోజుల పాటు రిమాండ్ తరలించామని సి.ఐ జగదీష్ తెలిపారు. అతని టూవీలర్ కూడా సీజ్ చేశామన్నారు.

## మాజీ సీఎం.కిరణ్ కుమార్ రెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు.

### - సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి..



**మడకశిర,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ పాలనలో గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కిరణ్ కుమార్ రెడ్డి రాహుల్ గాంధీకి తెలివితేటలు లేవు అనడం విడ్డూరంగా ఉందని సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతం లో సీఎం స్థానంలో కూర్చోబెట్టింది కాంగ్రెస్ పార్టీ అలాంటిది మీ తెలివితేటలతో పార్టీని వదిలేసి.....మీరు చెప్పుల పార్టీ పెట్టుకున్నారన్నారు..మీరు ఏ విధంగా సీఎం అయినారో అని నాకు తెలుసు అని, ఇప్పుడు ఏదో పదవి కోసం లాలూచీ రాజకీయాలు చేస్తున్నావని ఆయన తెలిపారు. . రాహుల్ గాంధీ ని విమర్శిస్తే కేంద్ర ప్రభుత్వం చిన్న రాష్ట్రానికి గవర్నర్ పదవి వస్తుంది అని ఆశతో ఉన్నావన్నారు..నీకు అన్నం పెట్టిన చేతిని నరికేయడం అనేది తప్పు అని,. పదవులు వస్తాయి పోతాయి కానీ గౌరవం కాపాడుకోవాలన్నారు..మేం ప్రశ్నిస్తున్నది ఎలక్షన్ కమిషన్ ని మాత్రమేనన్నారు.. రాహుల్ గాంధీ ఫైటర్ అతను పదవుల కోసం ఆరాటపడడం లేదని ఎన్నో త్యాగాలకు నిలయం వారి కుటుంబం అని సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి తెలిపారు.



## గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు

**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం లో మంగళవారం ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈయన గ్రంథా లయ శాస్త్ర పితామ హుడుగా ప్రసిద్ధి చెందినవారు. రంగ నాథన్ జయంతిని పురస్కరించుకొని భారతదేశం లో లైబ్రరీయన్లు దినో త్సవం జరుపుకుం టారు. ఎస్ ఆర్ రంగనాథన్ 1892 ఆగస్టు 12న తమిళనాడులో జన్మించారని, గ్రంథా లయ శాస్త్రానికి (లైబ్రరీ సైన్స్ ) చేసిన సేవలకు గాను ఆయన గ్రంథాలయ శాస్త్ర పితామహుడిగా పిలుస్తారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆర్. మల్లికార్జున, ప్రసాద్, రంగస్వామి. నారాయణస్వామి. రవి, ఆదెప్ప, పాఠకులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలి... యుటిఎఫ్



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనంతపురం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎస్వివి రమణయ్య మరియు వి కోటేశ్వరప్ప గార్లు సంయుక్తంగా ఎస్ టి ఎఫ్ ఐ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కు అనుబంధంగా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలు కలిసి ఎస్ టి ఎఫ్ ఐ ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాటి నుండి ఇప్పటివరకు అనేక ఉద్యమాలలో పాల్గొని, విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యల పట్ల నిరంతరం పోరాటాలు చేస్తున్నది. అధికారంలో ఏ పార్టీ ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు వి.గోవిందరాజులు మాట్లాడుతూ.. ప్రస్తుతం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మరియు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వెంటనే సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలి అదేవిధంగా ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీసు రూల్స్ ను అమలయ్యే విధంగా చూడాలన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, ఈశ్వరయ్య, కె.నాగేంద్ర, గంగాధర, పవన్, గౌస్, రోగప్ప తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతను తప్పకుండా పాటించాలి

### చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**అనంతపురం, మేజర్ న్యూస్ :** చిన్నారులు తల్లులు బాలింతలు గర్భిణీలు తప్పకుండా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని రాణి నగర్ 4 అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీనరసమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుమేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలను చిన్నారులకు అందించారు.
రాణి నగర్ ఫోర్ అంగన్వాడి కేంద్రంలో ఆల్బెండజోల్ మత్రలు ఇవ్వడం అయింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నీలావతి ఆశా వర్కర్ తల్లులు అందరూ పాల్గొనడం అయింది అదేవిధంగా వారికి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ఇతర విషయాలు సీజనల్ జబ్బుల గురించి తెలపడం అయినది. ఎమ్మెస్ కే మాధవి లత పాల్గొన్నారు. గర్భిణీలకు పౌష్టికాహారం అందజేత ఈ సందర్భంగా టేక్ హోమ్ రేషన్ లో భాగంగా గర్భిణీలకు పౌష్టిక ఆహారాన్ని రాణీ నగర్ 4 అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీనరసమ్మ చేతులమీదుగా అందజేశారు. చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన భారతదేశానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు.

## ఆర్డిటి కోసం ఎమ్మెస్ రాజు పడ్డ తపన వృధా కాదు : మండల తెదేపా శ్రేణులు



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెదేపా మాజీ మండల కన్వీనర్, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ మరియు ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్ వారి సన్నిహితులతో కలిసి ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ కొరకు ఢిల్లీ పయనం పై స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు పడిన తాపత్రయం వృధా కాదని మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కొరకు మంచో విన్సెంట్ ఫెర్రర్ కు ఢిల్లీ పెద్దలతో మంతనాలు జరుపుతామని ఆర్ డి టి సేవల గురించి కేంద్ర పెద్దల దగ్గర నివేదిక సమర్పించి ఆర్డిటి కోసం మనమంతా అనే కార్యక్రమాన్ని చేపడతామని మాట ఇచ్చిన ప్రకారం ఉమ్మడి జిల్లా నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజా ప్రతినిధులను తీసుకెళ్లి ఆర్డిటి సేవల పునరుద్ధరణ పై చర్యలు చేపట్టి పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే సంస్థ ఆర్డిటిని కాపాడుకోవడం కోసం ఢిల్లీ పయనం కావడం జరిగిందని నాయకులు తెలిపారు. అలానే ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ విషయమై ఉమ్మడి జిల్లా ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, శ్రీనివాసులు, సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజు, దగ్గుబాటి వీరందరూ కలిసి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ల ను కలిసి విదేశీ నిధులు నిలిచిపోవడంతో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను ఆయనకు వివరించినట్లు సమాచారం. జిల్లా నేతల వినతితో స్పందించిన అమిత్ షా వారం రోజుల్లో సంస్థకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెలువడిన సమాచారంతో అమరాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగవనపల్లి మంజునాథ్, చెట్నడుగు మహాలింగప్ప, బిఎస్ నాగరాజు, విరుప సముద్రం మంజునాథ్, గురు సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ముందడుగు ఎనిమిది మందిని బతికిస్తుంది

### ఆగస్టు 13న అంతర్జాతీయ అవయవదాన దినోత్సవం



**డా. వి. బదరీనాథ్ రెడ్డి**
కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ మరియు ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్
కిమ్స్ సవీర, అనంతపురం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** మనిషి జీవించాలంటే శరీరంలోని అవయవాలు సక్రమంగా పనిచేయాలి. కొన్ని కారణాల వల్ల దేశీయంగా ఎంతోమంది కీలక అవయవాలు విఫలమై చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. అవయవ మార్పిడితో వారి జీవితాల్లో తిరిగి వెలగును నింపవచ్చు. ఎవరైనా మరణించిన తరువాత దహనం లేదా ఖననం చేస్తారు. అలా చేసే ముందు శరీరంలోని ముఖ్యమైన అవయవాలు దానం చేయడం ద్వారా మనం చనిపోయినా కొంత మందికి ప్రాణం పోసినవారం అవుతాము. చనిపోయిన తర్వాత కూడా మనం ఏడుగురిని బతికించవచ్చు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 5 లక్షల మంది సకాలంలో అవయవాలు అందకపోవడం వల్ల మరణిస్తున్నారు. అయితే ఒక వ్యక్తి తన అవయవాలను దానం చేయడం ద్వారా 8 మందికి కొత్త జీవితాన్ని ఇవ్వగలడని అధ్యయనాలు చెబుతున్నాయి. అనతంపురం జిల్లా వ్యాప్తంగా చూసుకుంటే కిడ్నీ సంబంధిత వ్యాధులతో అనేక మంది బాధపడుతున్నారు. డయాలసిస్ చేయించుకున్నా... కిడ్నీ మార్పిడి కోసం వేచి చూసి మృత్యువాత పడుతున్నారు. బతికున్నవారు, బ్రెయిన్ డెడ్ అయిన వారు తమ అవయవాలను దానం చేయవచ్చు. అవయవదానంపై మరింత అవగాహన పెరాగాల్సి ఉంది.
మూత్రపిండాలు, గుండె, కాలేయం, క్లోమం, పేగు, ఊపిరితిత్తులు, ఎముకలు, ఎముక మజ్జ, చర్మం, కార్నియా వంటి వాటిని దానం చేయవచ్చు. గణాంకాల ప్రకారం, అవయవాలు బాగా పనిచేసే అవయవ దాత భాగాలను దానం చేయడం ద్వారా తన జీవితకాలంలో 8 కంటే ఎక్కువ మంది ప్రాణాలను కాపాడగలడు. మార్పిడి కోసం పరిగణించబడాలంటే అవయవాలు ఆరోగ్యంగా ఉండాలి. అదే పనిచేస్తూ, దెబ్బతినకుండా ఉండాలి.

### అవయవాల్ని ఎవరు దానం చేయొచ్చు?

మీకు 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉంటే.. అవయవ దానం కోసం నమోదు చేసుకోవచ్చు. కానీ 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉంటే, అవయవాలను దానం చేయడానికి అతని తల్లిదండ్రులు లేదా సంరక్షకుల అనుమతి అవసరం. మీరు మరణానంతరం అవయవ దానం కోసం నమోదు చేసుకుంటే, ముందుగా ఆ వ్యక్తిని తనిఖీ చేస్తారు. ఆ తర్వాత వైద్య బృంద వ్యక్తి యొక్క ఏ అవయవాలను దానం చేయవచ్చో తెలుసుకోవచ్చు. కొన్ని నిర్దిష్ట మార్గదర్శకాలు దాత ప్రమాణాల్ని నిర్ణయిస్తాయి. అందువల్ల, మరణించిన దాతలకు అవయవ దానానికి గరిష్ట వయోపరిమితి లేదు.

### అవయవాల్ని ఎవరు దానం చేయకూడదు?

అందరూ అవయవాలను దానం చేయలేరు. కొన్ని పరిస్థితులతో బాధపడుతున్న వ్యక్తి తన అవయవాలను దానం చేయలేరు. ఉదాహరణకు, ఒక దాత క్యాన్సర్, హెచ్ఐవి, ఊపిరితిత్తులు లేదా గుండె జబ్బులు వంటి ఏదైనా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుంటే.. వాళ్లు అవయవాలను దానం చేయలేరు. కిడ్నీ మార్పిడి గురించి మాట్లాడుకుంటే, డయాబెటిస్, అనియంత్రిత బీపీ, క్యాన్సర్ వంటి సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు కిడ్నీలను దానం చేయలేరు.

### బ్రెయిన్ డెడ్ అయితే

బ్రెయిన్ డెడ్ అయిన దాత నుంచి గుండెను తీసుకోవచ్చు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి తన రెండు కిడ్నీలలో ఒకదాన్ని, కాలేయంలో కొంత భాగాన్ని దానం చేయవచ్చు. రోగి బ్రెయిన్ డెడ్ అయి గుండె సరిగ్గా పనిచేస్తున్న సందర్భాల్లో, గుండె మార్పిడిని ఖచ్చితంగా అన్ని మార్గదర్శకాలతో పరిగణించాలి. ఇక, లేటెస్ట్ ఒక అధ్యయనం ప్రకారం, దాదాపు 2 లక్షల మంది రోగులకు మూత్రపిండాలు అవసరం కానీ ఈ సంఖ్యతో పోలిస్తే, మార్పిడికి 1684 కిడ్నీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అవయవ దానాన్ని వీలైనంత వరకు ప్రోత్సహించాలి. కిడ్నీ దానం చేసిన తర్వాత ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపలేరనేది ఒక అపోహ. ఆరోగ్యకరమైన జీవనశైలితో ఒక కిడ్నీతో సాధారణ జీవితాన్ని గడపవచ్చు. కిమ్స్ సవీర హాస్పిటల్ లో విజయవతంగా కిడ్నీ మార్పిడిలు విజయవంతంగా జరుగుతున్నాయి. అవసరమైన వారు నెఫ్రాలజీ విభాగం నందు సంప్రదించి ఏపీ జీవన్ ధాన్ ఆధ్వర్యంలో పేరు నమోదు చేసుకోవచ్చు.

## లెప్రసి కాలనీ సందర్శన

### వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పెద్దన్న...



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని లెప్రసీ కాలనీ యందు మంగళ వారం కుష్టు రోగుల సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి తో పాటు కాలనీలో ఉన్న కుస్టు రోగులను కలసివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సదుపాయములను లేప్రోసి కాలనీలో ఉన్నటువంటి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య సమస్యలపై వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవాల్సిందిగా ఆయన అధికారులను ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఓ.పెద్దన్న, కుష్టి రోగుల సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల పై అక్రమ కేసు కొట్టివేత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** హిందువులపై 2023లో అప్పటి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే శంకర్ నారాయణ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసనగా బిజెపి నాయకులు వ్యక్తిగత ఖండన విమర్శలు చేయగా అప్పట్లో అధికారాన్ని ఉపయోగించి బిజెపి నాయకుల ప కేసులు నమోదు చేయించారు. ఈ కేసు 18 నెలల తర్వాత మంగళవారం జిల్లా కోర్టులో విచారణ అనంతరం కొట్టివేశారు. ఈ కేసులో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి , కడప జిల్లా ఇంచార్జీ వెంకటేశ్వర రెడ్డి , నేషనల్ కౌన్సిల్ మెంబర్ రత్నమయ్య , అల్లాడి రామచంద్రయ్య , గొంది అశోక్, కేఎం శ్రీనివాసులు, ఈశ్వర్ ప్రసాద్, రావెల చైతన్య, గోవర్ధన్, గణేష్ ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హిందువులపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తాము మాట్లాడడం జరిగిందని, చివరకు ధర్మమే గెలిచిందని పేర్కొన్నారు.ఇక నుంచి అయినా సమాజంలో మాట్లాడుతున్నప్పుడు ప్రజాప్రతినిధులు ఒక వర్గాన్ని మెప్పు పొందడానికి ఇంకో వర్గాన్ని తక్కువ చేసి మాట్లాడడం సరైనది కాదని వారు హి ల్తవు పలికారు.

## గిరిజన గురుకుల పాఠశాలలో బ్యాక్ లాగ్ సీట్లకు దరఖాస్తు చేసుకోండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** గుత్తి మండలం గొల్లలదొడ్డిలోని సేవా ఘడ్ గిరిజన గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా నూతన ప్రవేశము కొరకు 5,6,7,8,9వ తరగతి , ఇంటర్మీడియట్ బ్యాక్లాగ్ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ విజయ్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాక్లాగ్ ఖాళీ సీట్లను ఎస్టి విద్యార్థులతో మాత్రమే భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అనంతపురం ,సత్య సాయి జిల్లాకు చెందిన బాలురు జిల్లా అడ్మిషన్లు కావాల్సి బాలురు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన చక్కని విద్యాభ్యాసమే కాకుండా గవర్నమెంట్ వారిచే పెట్టి తట్టా, గ్లాసు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, మూడు జతల బట్టలు వెంటనే అందించబడునని ఆయన తెలిపారు. ఎస్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరముల కోసం ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఫోను నెంబర్లు సెల్ : 9000481733,9885369079, 8978239363, 9550655840 కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మహిళలు ఉచిత ప్రయాణం పొందడానికి కావలసిన పత్రాలు

### ఉచిత ప్రయాణం కోసం వర్తించే సర్వీసులు, వర్తించని సేవలు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఆర్టీసీ బస్సులు స్త్రీ శక్తి పథకం పేరిట ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నది. ఈ మేరకు మహిళల లు ఉచిత ప్రయాణం కొనసాగించడానికి తాడిపత్రి ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీధర్ ప్రభుత్వ నిబంధనలను ఒక ప్రకటన లో మంగళవారం తెలిపారు.మహిళలకు ఉచిత ప్రయాణ కోసం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సు సర్వీస్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఉచిత ప్రయాణం నుండి మినహాయించబడ్డ సర్వీసులు సప్తగిరి ఎక్స్ ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్లు, ఏసి బస్సులు, నాన్ స్టాప్ సేవలు, అంతరాష్ట్ర సేవలు, తిరుమల మరియు శ్రీశైలం కు ఘాట్ రోడ్డు సేవలు మహిళలకు ఉచిత ప్రయాణం వర్తించవని తెలిపారు.మహిళలు ఉచిత ప్రయాణ సేవలు పొందడానికి ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆధార్ కార్డ్, ఓటర్ కార్డ్, రేషన్ కార్డ్ పత్రాలు కలిగి ఉండాలని డిపో మేనేజర్ మురళీధర్ తెలిపారు.

## తెదేపా పాలనలోనే గ్రామాల అభివృద్ధి

### - మీ సమస్య మా బాధ్యత సమస్యల పరిష్కారం కోసమే

### - మండల కన్వీనర్ పంపుకొండప్ప



**రాప్తాడు మేజర్ న్యూస్ :** తెదేపా కూటమి పాలనలోనే గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని ఎమ్మెల్యే పరిటాల సునీత నియోజక వర్గంలోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు మండల స్థాయి నాయకులను ప్రతి గ్రామానికి వెళ్లి మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మండల కన్వీనర్ పంపుకొండప్ప అన్నారు . మంగళవారం మండల పరిధిలోని ప్రసన్న పల్లి పంచాయతీ చిన్మయి నగర్ లో తెదేపా నాయకులు పంచగల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముందుగా ప్రజల నుంచి నాయకులు అధికారులు అర్జీలు స్వీకరించారు అనంతరం మండల కన్వీనర్ పంపు కొండప్ప మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై ఎమ్మెల్యే పరిటాల సునీత , మండల ఇన్చార్జి ధర్మవరపు మురళితో చర్చించి ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామని సూచించారు ప్రసన్నపల్లి పంచాయతీలు వివిధ రకాల సమస్యలపై 71 అర్జీలు వచ్చాయని నాయకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు సర్పంచులు సీనయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కిష్ట , గంగలకుంట రమణ , క్లస్టర్ నారాయణస్వామి , సాకే నారాయణస్వామి , స్వర్ణక్క , పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ప్రైవేట్ స్కూల్ లపై చర్యలు తీసుకోండి



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన ఎంపీడీవో రామారావు సమక్షంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి జడ్పిటిసి స్వారక్కనరసింహమూర్తి, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి,మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, అమరాపురం సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ లు పాల్గొన్నారు.మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం ఒకటి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రతి విద్యార్థికి 13000 చొప్పున తల్లికి వందనం నగదును తల్లుల ఖాతాలో జమ చేసినట్లు అదేవిధంగా ఎంతమంది విద్యార్థులు ఉంటే అందరికీ కూడా ప్రభుత్వం అందజేసినట్లు ఆయన వివరించారు. వైకాపా ఎంపిటిసి సభ్యుడు నారాయణ మాట్లాడుతూ ఎంతమంది ఉంటే ఎంతమందికి నగదు పడలేదని కొందరికి 9వేలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు గురుమూర్తి,లు కల్పించుకొని ప్రతి కుటుంబంలో ఎంతమంది ఉన్న ??తమందికి నగదు జమా అయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఈరన్న మాట్లాడుతూ మండలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతికి అనుమతి లేకున్నా కూడా నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని దీనిపై విచారణ చేయాలని ఎంఈఓ కు ఎంపీపీ సభ ద్వారా కోరారు. దీనిపై విచారణ చేస్తానని ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. వ్యవసాయంపై మంజునాథ్ మాట్లాడుతూ మండలంలో రైతులకు అన్నదాత సుఖీభవ కింద 7వేలురూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేసినట్లు వివరించారు. వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా హౌసింగ్ పై ఏఈ త్రిశూల్ ఆ శాఖ ప్రగతిని తెలియజేశారు. ఉపాధి హామీ పథకం పై ఏపీవో శివన్న వివరించారు. ఉపాధి హామీ పథకంలో కొన్నిచోట్ల అవకతవకలు జరుగుతున్నట్లు వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎంపీటీసీ లు హనుమంత రాయప్ప, నారాయణ గౌడ్ కోరారు. ఎంపీపీ ఈరన్న మాట్లాడుతూ గతంలో కొన్నిచోట్ల యంత్రాలతో చేసిన విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణం స్పందించి చర్యలు తీసుకున్నారని అప్పటినుండి ఎలాంటి సమస్య లేదని అయితే కూలీల శాతాన్ని పెంచాలని ఆయన కోరారు. దీనిపై ఎంపీడీవో రామారావు ఏపీఓ శివన్నలు స్పందించి టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా కృషి చేస్తామని వ్యవసాయ పనులు ఉన్నందున కూలీలు అధిక సంఖ్యలో రావడానికి ఇబ్బందులు ఉన్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు హనుమంతరాయ, నారాయణ, ఓంకార స్వామి, కెంచప్ప, కోఆప్షన్ నెంబర్ రసూల్ భాష మరియు మండల స్థాయి అధికారులు గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎంను కలిసిన ఆలూరు





**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి పార్టీ క్యాంపు కార్యాలయంలో పలువురు ప్రవాసాంధ్ర నేతలు కలిశారు. వివిధ దేశాల నుండి వచ్చిన నేతలను పార్టీ ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ప్రత్యేకంగా పరిచయం చేశారు. పార్టీ బలోపేతం కోసం తమ కృషిని కొనసాగిస్తూ, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చూడాలని సంకల్ప బద్ధంగా పనిచేస్తామని, ప్రపంచ వ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేస్తామని నేతలు హామీ ఇచ్చారు. తమను జగనన్నకు సమన్వయం చేసినందుకు ప్రవాస నేతలు ఆలూరు సాంబశివారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెదర్లాండ్స్ నుండి కార్తీక్ యల్లాప్రగడ, యూకే నుండి నరేష్ అనుమోలు, వెంకీ రెడ్డి, మల్లిరెడ్డి శ్రీవల్లి, నజీర్ ఖాన్, ఆస్ట్రేలియా నుండి చంద్రశేఖర్ రెడ్డి, యుఎస్ఎ%-%చికాగో నుండి శంకర్ రెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఎలియాస్, కువైట్ నుండి మహేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సురేష్ రెడ్డి, సుబ్బా రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్ డి టి కి ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణకు ఎమ్మార్వోకు వినతి పత్రం




**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండల కేంద్రంలోని మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో గ్రామ ప్రజలచే సేవ్ ఆర్డిటి, ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధించాలని ఎమ్మార్వో నరసింహులు వినతి పత్రం అందజేశారు వారు మాట్లాడుతూ ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ విదేశీ సహాయ నియంత్రణ చట్టం మంజూరు చేయాలని కోరుతూ అనంత పేద ప్రజల విద్యాప్రదాత ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ చేయాలని స్పష్టం చేశారు ఆర్డిటి సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రాంతంలో దశాబ్దాలుగా నిస్వార్థంగా సేవలు అందిస్తుందని విద్యా వైద్యం ఉపాధి దివ్యాంగులకు పునరావాసం మహిళలకు మహిళ శక్తి కరుణ వంటి రంగాలలో సమస్త దశ దిశలను మార్చిందని ప్రజల అభిప్రాయపడ్డారు అనంతపురం జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో ఎఫ్సీఆర్ఏ పునరుద్ధరించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బుచ్చయ్య గారి పల్లి బుక్కపట్నం ఆర్డిటి సంఘం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రత్యేక అదాలత్ వ్యవహార తీరుపై డైరెక్టర్ ఆగ్రహం

### కనీస వసతులు కల్పించకపోవడం పై ఆగ్రహం వ్యక్తం

### విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన మాజీ జడ్జ్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** నగరంలోని పాతూరు లో ఉన్న విద్యుత్ శాఖ పవర్ ఆఫీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విద్యుత్ ప్రత్యేక అదాలత్ నిర్వహణపై చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జ్ శ్రీనివాస్ ఆంజనేయమూర్తి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఫిర్యాదుదారులు వస్తున్న నేపథ్యంలో కనీస నిబంధనలు పాటించకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులకు సంబంధించి ఆయా సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఉన్నతాధికారులు రాకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలు పట్టవా అంటూ అధికారులను ప్రశ్నించారు. కేవలం నామమాత్రపు వ్యవహారంతో ఇలాంటి సమావేశాలు ఎలా నిర్వహిస్తారు అంటూ వారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ అధికారుల తీరు అత్యంత దురదృష్టమని ఆయన స్పష్టం చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించి ఇప్పటివరకు అందిన ఫిర్యాదులు వాటి పరిష్కారం కోసం చేపట్టిన వివిధ అంశాలను ఆయన సంబంధిత అధికారులను అడగగా వారు చెప్పకపోవడంతో ఆగ్రహంతో వారి తీరును తప్పుపట్టారు. రైతులు వినియోగదారులు వివిధ ఫిర్యాదులతో వస్తే వారికి ఏమి సమాధానం చెబుతారు అంటూ వారిని ప్రశ్నించారు. విద్యుత్ శాఖ అధికారుల తీరు ఇలానే ఉంటుందా అంటూ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించిన పూర్తి సమాచారం లేకుండా కేవలం నామమాత్రపు వ్యవహారంతో ఇలాంటి కార్యక్రమానికి ఎలా వస్తారంటూ ఆయన ప్రశ్నించారు. ప్రశ్నల తో అధికారులను ఇరుకున పెట్టడంతో చేసేది లేక తెల్ల మొహం వేశారు. ఎలాంటి పరిస్థితులలోనూ పూర్తిస్థాయిలో వినియోగదారుడికి న్యాయం చేసేలా ఇలాంటి అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా ఉందని వాటిని మరిచిపోతే ఎలాంటి ఉపయోగం ఉండదని హెచ్చరించారు.

## టౌన్ కన్వీనర్ ఎర్ర కేసి ఆధ్వర్యంలో తరలి వెళ్లిన ట్రాక్టర్లు



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన మండల రైతులందరూ ఆధ్వర్యంలో టౌన్ కన్వీనర్ ఎర్ర కేసి ఆధ్వర్యంలో ట్రాక్టర్ తో కృతజ్ఞత ర్యాలీను నిర్వహించారు ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ ఎర్ర కేసు మాట్లాడుతూ పల్లె రఘునాథ్ రెడ్డి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు పట్టణం లోని ట్రాక్టర్ రైతులతో కలిసి ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ ఎర్ర కేసుతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆలూరు ఆధ్వర్యంలో వైఎస్ జగన్ కలిసిన వైసీపీ నాయకులు

**ప్రజలకు తోడుగా కార్యకర్తలకు అండగా ఉండాలని సూచించిన వైఎస్ జగన్**



**శింగనమల,మేజర్ న్యూస్ :** వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్ క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైసీపీ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో శింగనమల మండలం శివపురం గ్రామానికి చెందిన తిరుపతయ్య, రమణారెడ్డి, చిన్నజలాలపురం గ్రామానికి చెందిన పట్నం భాస్కర్ మర్యాద పూర్వకంగా కలిసి సెల్ఫీ తీయించుకోవడం జరిగింది. తనను కలసిన వైసీపీ నాయకులతో జగన్ ఆప్యాయంగా మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడాలని,ప్రజలకు తోడుగా, కార్యకర్తలకు అండగా నిలవాలని సూచించారు. మీకు ఏటువంటి సమస్య వచ్చినా ఆలూరు సాంబశివారెడ్డి అండగా ఉంటారని తెలియజేశారు.

## ఎస్బిఐ కార్డ్ క్రెడిట్ కార్డు పేరుతో మోసపూరిత సైబర్ కాల్. మోసపోయిన బాధితుడు.

**44,వేలు, స్వాహా. రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు పోలీసులు విచారణ.**




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని అరవింద్ నగర్ లో నివాసం ఉంటే ప్రేమ్ సాగర్ (38) కి ఎస్బిఐ క్రెడిట్ కార్డ్ టెలికాలర్ అంటూ ఫేక్ కాల్ వచ్చింది మీరు క్రెడిట్ కార్డు, బ్యాలెన్స్ పెంచుకోవాలి అనుకుంటున్నారా ఎక్కువ డబ్బులు కావాలని కోరుకుంటున్నరా, అని ఫోన్ కాల్ వచ్చి మీకు అమౌంట్ పెంచుతామని ప్రేమ్ సాగర్ మొబైల్ కి సైబర్ మోసగాళ్లు అకౌంట్ డీటెయిల్స్ అడిగి పక్క ప్లాన్ తో 44,వేలు. అకౌంట్ నుంచి డ్రా చేశారు అకౌంట్ డ్రా అయినట్లు మెసేజ్ రావడంతో గాబరా పడిన ప్రేమ్ సాగర్, ఎస్బిఐ బ్యాంక్ వారికి ఫిర్యాదు చేయగా వారు డబ్బులను విత్డ్రా చేయకుండా హెూల్డ్ లో పెట్టారు. అనంతరం, రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేశాడు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పొడరాళ్లపల్లి బస్ స్టాప్ వద్ద మంగళవారం సాయంకాలం ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడగా చెందిన చిన్నప్ప తీవ్ర గాయాల పాలయ్యాడు. గజకువారిపల్లికి చెందిన చిన్నప్ప తన మిత్రు నితో కలిసి ముది గుబ్బ నుండి స్వగ్రా మమైన గసిగవారి పల్లికి ద్విచక్ర వాహ నంలో వెళ్తుండగా వాహనం అదుపుతప్పి బోల్తాపడడం జరిగింది. ఈ ప్రమాదంలో చిన్న తీవ్ర గాయాలు పాలు కాగా అతని మిత్రునికి స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను 108 ద్వారా చికిత్స నిమి త్తం బత్తలపల్లికి తరలించారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో జెండా ఎగరావేసిన కూడేరు సర్పంచ్ లలితమ్మ



**కూడేరు మేజర్ న్యూస్:** హర్ ఘర్ తిరంగ ప్రోగ్రాం లో భాగంగా మండలంలోని ఎంపీడీవో ఆవరణంలో ఉన్నటువంటి రెండవ సచివాలయం నందు గతంలో ఏర్పాటు చేసినటువంటి శిలాఫలకం దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణను మంగళవారం కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ లలితమ్మ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సర్పంచ్ హర్ ఘర్ తిరంగా సందేశాన్ని చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో ఏవో కేశవ ఏపీవో శ్రీ పోలేరయ్య ఈసీ రాజేష్ కుమార్ పంచాయతి సెక్రటరీ రమాదేవి , తెదేపా నాయకులు జయప్రకాశ్ గౌడ్ , బొమ్మయ్య గారు, భీమా గారు, నారాయణస్వామి గారు, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.





## ఈ క్వాంటం కంప్యూటింగ్ పై అధ్యాపకుల అవగాహన సదస్సు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఆర్యభాట్టా ఆడిటోరియంలో మంగళవారం అడ్వంట్ గ్లోబల్ ఫౌండేషన్, జేఎన్టీయూ అనంతపురం సంయుక్తంగా డైరెక్టరేట్ అఫ్ ఫ్యూచర్ స్కిల్స్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో క్వాంటం కంప్యూటింగ్ మీద ఒక్క రోజు అధ్యాపకుల అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంత పరిధిలోని జేఎన్టీయూఏ అనంతపురంలో క్వాంటం టెక్నాలజీస్ రంగంలో మొట్ట మొదసారిగా ఈ సదస్సు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ క్వాంటం కంప్యూటింగ్ అనంతపురం జేఎన్టీయూ అడ్వంట్ గ్లోబల్ ఫౌండేషన్ సంయ ు క్తంగా కలిసి సెంటర్ ఫర్ ఫ్యూచర్ స్కిల్స్ ను త్వరలో స్తాపించాబోతున్నామని తెలిపారు. మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలి కి అనుగుణంగా అధ్యాపకులకు, విద్యార్థులకు క్వాంటం కంప్యూటింగ్ లో మెలుకువలు, డ్రోన్ టెక్నాలజీలో నైపుణ్యం, సిక్స్ సిగ్మా మెథడ్ అమలు పరచడానికి కావలసిన స్కిల్స్ లో ప్రవేశం కల్పించుటకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, అధ్యాపకులు అందరు ఈ కార్యక్రమం ను వినియోగించుకొని, క్వాంటం టెక్నాలజీస్ గురించి అవగాహన పొంది వారి వారి కళాశాలలో విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికతను పరిచయం చేయడానికి ఎంతో దోహద పడుతుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్ లో సెంటర్ ఫర్ ఫ్యచర్ స్కిల్స్ జేఎన్టీయూఏ అనంతపురం ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో జరుగుతాయని తెలిపారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. మన రాష్ట్ర మంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలి ఏర్పాటు చేయటం ద్వారా విద్యార్థులు మంచి ఉన్నతమైన మరియు ఇండస్ట్రి నైపుణ్యానికి సంబంధించిన కార్యక్రకలాపాలు, విద్యార్థులను విద్యార్థులు ఉపయోగించుకొని మంచి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని మరియు ఎంట్రెన్యూర్షిప్ కు సంబంధించన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్లోబల్ ప్రమాణీకరించబడిన నైపుణ్యాలు ప్రోగ్రాములు, అడ్వాన్స్ ల్యాబరెటరీస్, డ్రోన్ కిట్స్, ఐఓటి, అటానమస్ సిస్టమ్స్, క్వాటంకంప్యూటింగ్ కు సంబంధించనటువంటి ల్యాబ్స్ ను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించు కోవాలని తెలిపారు. విద్యార్థులు సిమ్యులేషన్, లైవ్ ప్రాజెక్టులకు సంబంధించన అవకాశాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా క్యు క్లెయిరావోయాన్స్ క్వాంటమ్ లాబ్స్ అధినేత కల్నల్ సాయి శంకర్ మాట్లాడుతూ క్వాంటం టెక్నాలజీస్ గురించి ప్రాథమిక అంశాలు, ఎలా ఈ క్వాంటం కంప్యూటింగ్ ను విద్యార్థులకు అర్థమైయ్యేలా చెప్పాలో హాజరియన్ అధ్యాపకులకు ఆసక్తి కరమైన ఉదాహరణల తో వివరించారు. దీపక్ ద్వివేది మాట్లాడతూ.. లీన్ సిస్ సిగ్మా మెథడ్ ని మన ఆర్గనైజేషన్ మేనేజ్ మెంట్ చేయు విధానాలను వివరించారు. ముత్తు కరుప్పన్ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీస్ ప్రపంచాన్ని ఎలా మార్చబోతున్నాయో వివరించారు. డిఏపి ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆచనాత్మక నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఉపయోగపడుతుందని, అధ్యాపకులు, విద్యార్థులు అందరు క్వాంటం కంప్యూటింగ్ ను సద్వియోగం చేసుకొనేలా అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్ దోహదపడాలని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్ లో ఇంకా ఎన్నెన్నో జరగాలని ఆకాంక్షించారు. ఫ్యూచర్ స్కిల్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య సి. శోభా బిందు అద్వర్యంలో జరిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్యూ క్లెయిరావోయాన్స్ క్వాంటమ్ లాబ్స్ అధినేత కల్నల్ సాయి శంకర్, అడ్వెంట్ గ్లోబల్ పౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ భారతి పూడి, కిషోర్, దీపక్ ద్వివేది ( ఐపీఈసీ కంప్యూటింగ్) మేనేజ్ జింగ్ డైరెక్టర్ ఏరో ముత్తు కరుప్పాన్, జేఎన్టీయూఏ నుంచి రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, యూనివర్సిటీ డైరెక్టర్లు ఫ్యూచర్ స్కిల్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య సి. శోభా బిందు, ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య పి. సుజాత, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య ఆర్. కిరణ్మయి, ఆచార్య జి. ప్రశాంతి, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య ఎ. సురేష్ బాబు, ఆచార్య ఎ.పి. శివకుమార్, జేఎన్టీయూఏ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఆచార్య ఎ. ఆనంద రావు, ఆచార్య కే. మాధవి, ఆచార్య కే.ఎఫ్. భారతి, డాక్టర్ జి. మమత, డాక్టర్ ఎం. రామ శేఖర్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం అంకారావు, డాక్టర్ జే. శ్రీనివాసులు, డాక్టర్ అజిత, డాక్టర్ లలిత, మాజీ ఆచార్యులు వి. శంకర్, బి. సునీల్ అనుబంధ కళాశాలల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం...

**జనసేన పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్**

**పుట్టపర్తిలో 350 ట్రాక్టర్లతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె, జనసేన పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీ రైతు కృతజ్ఞత ర్యాలీ..**



**అనంతపురం మేజర్ న్యూస్ :** అన్నదాతకు ఎల్లప్పుడూ అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త అయిన పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పుట్టపర్తిలో 350 ట్రాక్టర్లతో భారీ రైతు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టి, రైతుల ఖాతాల్లో అన్నదాత-సుఖీభవ పథకం ద్వారా మొదటి విడతగా రూ.7 వేలు ఠంచనుగా జమ చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. పుట్టపర్తి గణేష్ సర్కిల్ నుండి మొదలైన ర్యాలీ ఆర్టీసీ బస్సు డిపో, చిత్రావతి బ్రిడ్జ్, కర్ణాటక నాగే పల్లి, జానకంపల్లి, బుక్కపట్నం మీదుగా కొత్తచెరువు వరకు సాగిన ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో రైతులు, కూటమి పార్టీల నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ మండల అధ్యక్షులు జయరాం, పెద్దన్న , కరుణాకర్ , రాము , జనార్ధన్ సింగిల్ విండో ప్రెసిడెంట్ బాబాయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాబు సూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టిన వైఎస్సార్సీపి నాయకులు

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండలం పరిధిలోని గసిగవారిపల్లి గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టారు ప్రతి వీధి వీధి తిరుగుతూ చంద్రబాబు నాయుడు చేసిన మోసాల గురించి వివరించుకుంటూ ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ రావు కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో జగనన్న జండా మరియు శ్రీధర్ అన్న ఆశయాలతో ముందుకు సాగాలని బుక్కపట్నం వైఎస్ఆర్సిపి నాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొత్తకోట కేశవ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి జెడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి తదితర బుక్కపట్నం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాచానుపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు పాములాయి రఘుకు సన్మానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి అధ్యక్షుడిగా ఎన్నికైన పాములాయి రఘును మంగళవారం ఆయన నివాసంలో సోమలదొడ్డి గ్రామ ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాములాయి రఘుకుపుష్పగచ్చాలు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దాసరి వేణుగోపాల్,చకల రాము, బండి రాంజీ,నాగబుషి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పాపంపేటలో విషాదం..

**తల్లి ప్రేమను కోల్పోయిన ఇద్దరు చిన్నారులు.**

**బాత్రూంకి వెళ్లి పొరపాటుగా జారి, కిందపడి అనంత లోకాల్లోకి వెళ్లిన గృహిణి.**

**రూరల్ పోలీసులు కేసు నమోదు విచారణ.**




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని పాపంపేట సమీపంలోని ఆంజనేయస్వామి గుడి వెనకాల నివాసం ఉంటున్న దీప (30) వివాహమై 8 సంవత్సరాలు ఇద్దరు పిల్లలు ఐదు సంవత్సరాల బాబు మూడు సంవత్సరాల బాబు. ఎంతో అన్యాయంగా మీ కుటుంబం సంతోషంగా గడుపుతూ ఉంది. సాయంత్రం పూట బాత్రూమ్ లోకి వెళ్లి దీపజారి కిందపడి ప్రమాదవశాత్తు పిల్లలు ఇద్దరు తల్లి ప్రేమ కోసం అమ్మ అమ్మ,అంటూ విషాదం వ్యక్తం చేశారు. స్థానికుల ఫిర్యాదు తో రూరల్, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు

## రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా సంక్షేమ, అభివృద్ధి సంఘం చైర్మన్ గా మాజీ కన్వీనర్ ఎన్,లక్ష్మీనారాయణ..



**మడకశిర మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర మండల మాజీ కన్వీనర్ ఎన్,లక్ష్మీనారాయణ తెలుగుదేశం పార్టీ కొరకు అహర్నిశలు కష్టపడి పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా కూడా తెలుగుదేశం పార్టీని వీడకుండా తను అన్ని విధాల ముందుండి అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ అడుగుజాడల్లో నడుస్తూ నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై అన్ని విధాల పార్టీకి అండగా నిలిచిన ఎన్,లక్ష్మీనారాయణ ను పార్టీ గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్,మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,తదితరుల సహకారంతో రాష్ట్ర కుంచిటి వక్కలిగా సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం అధ్యక్షులుగా ఎన్, లక్ష్మీనారాయణ ను నియమించడం జరిగినది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఎన్,లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..నన్ను గుర్తించి ఈ అవకాశం కల్పించిన అధిష్టానానికి మరియు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి తదితరులకు నా శిరస్సు వంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానంటూ ఆయన తెలిపారు.





## ఘనంగా లైబ్రేరియన్స్ డే

**జయంతోత్సవాలతో ఎస్ ఆర్ రంగనాథను స్మరించుకున్న ఉద్యోగులు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం ఘనంగా లైబ్రేరియన్స్ డే నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రమా ఆధ్వర్యంలో ఎస్ ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతోత్సవాలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ కార్యదర్శి రమా, డిప్యూటీ గ్రంథాలయ అధికారి కమ్మన్న లు మాట్లాడుతూ.. రంగనాథన్ తన వృత్తి జీవితాన్ని గణిత శాస్త్రజ్ఞుడిగా ప్రారంభించాడనీ, అతను తన సొంత ప్రావిన్స్‌లోని మద్రాస్ క్రిస్టియన్ కాలేజీ నుండి గణితంలో బిఎ, ఎంఎ డిగ్రీలను సంపాదించా డన్నారు. ఆపై టీచింగ్ లైసెన్స్‌ని సంపాదించాడనీ, అతని జీవితకాల లక్ష్యం గణితం బోధించడం, అతను వరుసగా మంగళూరు, కోయంబత్తూరు, మద్రాసు విశ్వవిద్యాలయాలలో గణిత శాస్త్ర అధ్యాపకులలో సభ్యుడు గా గణితశాస్త్ర ప్రొఫెసర్‌గా, అతను ప్రధానంగా గణిత చరిత్రపై పత్రాలను ప్రచురించాడన్నారు. అధ్యాపకునిగా అతని కెరీర్‌లో నత్తిగా మాట్లాడటం వల్ల కొంత ఆటంకం ఏర్పడిందనీ (అతను తన వృత్తి జీవితంలో క్రమంగా అధిగమించాడు). లైబ్రరీ సైన్స్‌కు చేసిన విలువైన సేవలకు గాను 1957లో భారత ప్రభుత్వం డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్‌కు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రదానం చేసింది.పొంది ఉన్నారని అటువంటి మహనీయుని జయంతి నేడు ఈ గ్రంథాలయంలో అందరు సమక్షంలో నిర్వహించుకొనటం మన అందరి అదృష్టం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రరియన్ డి.గోవిందు జూనియర్ అసిస్టెంట్ హెచ్. రామాంజినమ్మ , గ్రంథాలయాధికారి సి. కిరణ్, రికార్డ్ అసిస్టెంట్ జి.ఎం. భాషా, మరియు సిబ్బంది ముత్యాలమ్మ, ఉజ్జినేశ్వరి, శ్రీవిజయ,నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు కాదు.. చంద్రబాబు దగా బస్సు

**- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మరిచిన కూటమి ప్రభుత్వం**

**- ఆర్టీసీ కడప జోనల్ మాజీ చైర్ పర్సన్ మాల్యవంతం మంజుల విమర్శ**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్న ఉచిత బస్సు పథకం కాదని.. చంద్రబాబు బస్సు అని ఆర్టీసీ కడప జోనల్ మాజీ చైర్ పర్సన్ మాల్యవంతం మంజుల పేర్కొన్నారు. మంగళవారం ఉచిత బస్సు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కడప జోనల్ మాజీ చైర్ పర్సన్ మాల్యవంతం మంజుల మాట్లాడుతూ.. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు అనేక హామీలను ఇచ్చి అధికారం వచ్చాక వాటిని మరిచారన్నారు. ఎన్నికల ముందు ప్రచారంలో మహిళలకి ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తామని అధికారం చేపట్టారు. అయితే శ్రీకాకుళం నుంచి తిరుపతికి .. విజయవాడ నుంచి అరుణాచలం కి.. తిరుపతి నుంచి వైజాగ్ కి మహిళలు ఉచిత ప్రయాణం చేసుకోవచ్చని ఆనాడు చెప్పింది వాస్తవం కాదా చంద్రబాబు నాయుడు అని ప్రశ్నించారు. ఉచిత బస్సు పథకంలో కేవలం ఐదు రకాల బస్సులు మాత్రమే ఉచితమని (పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, సిటీ మెట్రో ఎక్స్ ప్రెస్) ఇప్పుడు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మీరు ఇచ్చిన బస్సులలో ఒక మహిళ వైజాగ్ నుంచి తిరుమల దర్శనానికి వెళ్లాలంటే ఏ రకమైన బస్సు ఎక్కాలి మీరే తెలియజేయాలన్నారు. మీరు చెప్పిన వాగ్దానాన్ని పూర్తిగా నెరవేర్చాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. ఉచిత బస్సు పథకంలో మహిళలు రాష్ట్రవ్యాప్తంగా తిరిగే అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్రవ్యాప్తంగా కల్పిస్తే ఇచ్చిన హామీని నిజాయితీగా నెరవేర్చిన వారు అవుతారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో కొన్న ఎక్స్ ప్రెస్ బస్సులు తప్ప.. అన్ని కాలం చెల్లిన బస్సులు ఉన్నాయని.. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారో తెలియజేయలన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత ఇవ్వగలమని ప్రభుత్వం ఇస్తుందా అని ప్రశ్నించారు. కూటమి గౌతమ్ ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై అనేక దాడులు, అఘాయిత్యాలు జరుగుతున్న ఏవి పట్టినట్లు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. మీరు ప్రవేశపెట్టే ఉచిత బస్సులోనైనా మహిళలకు భద్రత కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు లేని అనేక బస్సు స్టాండ్ లు ఉన్నాయని.. వాటిని మెరుగుపరచాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తుందని తెలిసే ఉచిత బస్సు ప్రయాణాన్ని నిబంధనలతో పథకం అమలు చేశారని తెలిపారు.

## కీచక ఎస్సై రాజశేఖర్ ను తక్షణం సస్పెండ్ చేసి అరెస్టు చేయాలి..

**గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మహిళల పట్ల లైంగిక వేధింపులు సరికాదు**

**ఎస్ఐపై క్రిమినల్ కేసు నమోదు చేసి తక్షణం అరెస్ట్ చేయాలి..**

**జీవి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివ శంకర్ నాయక్ డిమాండ్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంలో ప్రజలను కాపాడాల్సిన పోలీసులే న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చిన అమాయక గిరిజన మహిళ పట్ల లైంగిక దాడులకు పాల్పడిన సత్యసాయి జిల్లా పట్నం ఎస్సై రాజశేఖర్ పై తక్షణం క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్నం ఎస్ఐ రాజశేఖర్ తనకు నచ్చిన సమయాల్లో రాత్రి పగలు అనే తేడా లేకుండా వీడియో కాల్ చేయమని చెప్పి గిరిజన మహిళను వేధించడం తన పోలీస్ తెలివితేటలతో తాను కాల్ చేయకుండా ఆ మహిళ చేత్తే పదేపదే ఫోన్ కాల్ చేయించుకోవడం గంటలకు మాట్లాడటం అనంతపురం కు పని నియమిత్వం వచ్చిన గిరిజన మహిళ పట్ల తన బంధువులు ఉన్నారని కూడా చూడకుండా ఒక రౌడీ లాగా ప్రవర్తించి ఆమెను బలవంతంగా తన ప్రైవేట్ వాహనం ఎక్కుతావా లేదా అని బెదిరించడం జన రణ్యంలో భయబ్రాంతులకు గురి చేయడం అత్యంత దారుణంగా దురుసుగా ప్రవర్తించడం దీన్నిబట్టి చూస్తే గిరిజన మహిళల పట్ల పోలీసుల నిర్లక్ష్య వైఖరి ఎంత మాత్రం ఉందో స్పష్టంగా అర్థమవుతుంది. ప్రజలు రక్షించాల్సిన కాకిలే ఇలా చేస్తే ఇప్పటికే గిరిజనులు అంటే ఎక్కడో అభివృద్ధికి అమలు దూరంలో మారుమూల గ్రామాల్లో జీవనం కొనసాగిస్తూ విద్యా, వైద్యానికి దూరంగా ఉంటున్నాం. ఈ పోలీస్ ఎస్ఐ రాజశేఖర్ ప్రవర్తించిన తీరును బట్టి చూస్తే భవిష్యత్తులో కూడా గిరిజనులు పూర్తిస్థాయిలో అంధకారంలోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి అలాగే డిజిపి, జిల్లా పోలీస్ యంత్రాంగం తక్షణం స్పందించి గిరిజన మహిళ పట్ల ఇంతటి ఘోరానికి ఒడిగట్టిన పట్టణ ఎస్ఐ రాజశేఖర్ ను తక్షణం సస్పెండ్ చేసి ఇతనిపై క్రిమినల్ కేసు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని శివ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు.

## జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం దహనం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజలు తమ ఓట్లను వేయకుండా పోలీసుల ద్వారా అడ్డుకొని.. కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని దహనం చేసిందని మాజీ మంత్రి, వైసీపీ శింగనమల ఇంచార్జ్ సాకే శైలజనాథ్ విమర్శించారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో గెలుపు కోసం కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా అరాచకాలు, విధ్వంసం సృష్టించిందని విమర్శించారు. ఈ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ప్రజలను అడ్డుకొని దొంగ ఓట్ల కూటమి నాయకులే వేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు పరిజ్ఞానం లేని రాజకీయం చేస్తున్నారని, ఈరోజు కూటమి నాయకులు చేసిన పాఠాలే... రేపు మా పార్టీ కార్యకర్తలు చేస్తారని తెలిపారు. ఎన్నికల అరాచకాలపై ఎన్నికల కమిషన్, పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా .. నివారించలేకపోతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శింగనమల మండల కన్వీనర్ పూల ప్రసాద్, అర్బన్ ఎస్సీ సెల్ మాజీ పట్టణ అధ్యక్షులు సాకే శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఈసి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా వైద్యాధికారి..




**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఐఈసి ప్రచార కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా వేగం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి పచ్చజెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం మాట్లాడుతూ ఈ సమగ్ర ఐఈసి ప్రచార కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లో రెండు నెలల పాటు జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 400 స్కూల్స్ 80 కి పైగా కాలేజీలలో హెచ్ఐవి హెచ్ఐవి/ సుఖ వ్యాధుల నియంత్రణ మరియు మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం వల్ల కలిగే చెడు ప్రభావం పై ప్రజలకు ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ సునీల్ ఈ కార్యక్రమ ఉద్దేశ్యాలను వివరించారు. హెచ్ఐవి సంక్రమించే మార్గాల పట్ల అవగాహన కల్పించటం, హెచ్ఐవి/ఎయిడ్స్ చట్టం 2017 పట్ల అవగాహన కల్పించటం, హెచ్ఐవి సోకే అవకాశం ఉన్న వర్గాలను హెచ్ఐవి పరీక్షలు చేయించుకునే లాగ ప్రోత్సహించటం, సుఖవ్యాధుల పట్ల అవగాహన, కండోమ్ (నిరోధ్) వాడకం వల్ల ఉపయోగాలు తెలియచేయటం, హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వారి పట్ల వివక్షను రూపుమాపటం వంటి ఉద్దేశ్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన పోస్టర్లను జిల్లా వైద్యాధికారి ఇతర అధికారులతో కలసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో క్షయ నియంత్రణ వైద్యాధికారి డాక్టర్ గాయత్రి, ఎయిడ్స్ నియంత్రణ విభాగం క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, నారాయణ స్వామి, ఎన్జీవో ప్రాజెక్టు మేనేజర్లు, ఆంజనేయులు, తిప్పేస్వామి, శ్రీనివాసులు, నవీన్, సిబ్బంది మూర్తి, నవీన్, నిజం, జన జాగృతి, చైతన్య, ఫోర్డ్, శక్తి మైత్రి మహిళా మండలి సిబ్బంది, బాలాజీ జూనియర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బీజేపీ నాయకులు కాపు రామచంద్రారెడ్డి లక్ష్మీదేవి అంతిమయాత్రలో పాల్గొన్నారు. మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన కాపు లక్ష్మీదేవి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి చెర్లోపల్లి గ్రామానికి చేరుకుని మృతురాలు లక్ష్మీదేవికి నివాళులర్పించారు. అనంతరం మృతురాలు లక్ష్మీదేవి భర్త కాపు రామ రెడ్డి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. అనంతరం లక్ష్మీ దేవి అంతిమయాత్రలో కాపు దంపతులు పాల్గొన్నారు.

## కదిరిలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కదిరి, మేజర్ న్యూస్:** అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినో త్సవ వేడుకలు మంగళవారం పట్టణం లోని బాలికల పాఠశా లలో నిర్వహించు కోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసిన ఏఐఎస్ఎఫ్ మాజీ సురేంద్ర చౌదరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నల్లజోడు పవన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా శేషం మహేంద్ర మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం మా జన్మ హక్కును ఈ దేశాన్ని పాలిస్తున్న టువంటి బ్రిటిష్ తెల్ల దొరల తరిమి కొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ కొనియాడారు. నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరా టం నిర్వహించి నేటికి 90 సంవత్సరాలు కావస్తుందని, విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కులు కాలరాస్తున్న జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లోకి విద్యార్థి నాయకులు రాజకీయ పార్టీలు అనుమతులేదని తీసుకువచ్చిన జీవోలు ఎవరికోసం ఎవరి లబ్ధి కోసమని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను పరిరక్షిం చాలని కోరారు. దేశంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యను కాషాయకరణ చేయడానికి ప్రయత్నం చేస్తుందని మండి పడ్డారు. మేస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నేటికీ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం దారుణమన్నారు. యువగలం పాద యాత్రలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వ అధికారంలోకి వస్తే వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయకుండా జీవో నెంబర్ 107 108 రద్దు చేస్తామని చిన హామీని నిలబె ట్టుకోవాలని పేర్కొ న్నారు. ఈ కార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ గణేష్ , నవీన్, మహేష్ బాబు, శ్రీనివాసులు, ప్రకాష్, సిద్దిక్,పవన్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు ప్రామాణికంగానే... వ్యవసాయ పథకాలకు అర్హత

### లత్తవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా రైతులు ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటల వివరాలను ఈ పంటలో చేయించుకుంటేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలకు అర్హత పొందుతారని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం లత్తవరం గ్రామంలో ఏవో రామకృష్ణుడు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు పంటల బీమా, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీమా ప్రీమియం చెల్లించడానికి గడువు ఆగస్టు 14 వరకు మాత్రమే ఉందని, ఆ లోపు రైతులు ప్రీమియం చెల్లించాలని గుర్తు చేశారు. కౌలు రైతులు సంబంధిత విఆర్ఓల ద్వారా కౌలు రైతు గుర్తింపు కార్డులు తీసుకుంటే, అన్నదాత సుఖీభవ పథకం కింద అందించే రూ.20వేల పెట్టుబడి సాయం అందుతుందని తెలిపారు. పంటల బీమా కింద ఎకరా వేరుశనగకు రూ.640లు, ఎకరా కందికి రూ.80ల ప్రీమియం చెల్లించాలని సూచించారు. క్షేత్రస్థాయికి వెళ్లి ఈ పంట నమోదును పరిశీలించారు. మండల వ్యాప్తంగా 2412 ఎకరాల్లో సాగైనా పంటల వివరాలను ఇప్పటికే ఈ పంటలు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటనారాయణ, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని దోపిడీ చేసింది వైసిపి ప్రభుత్వమే

**రాష్ట్ర దోపిడీలో ప్రథమ ముద్దాయి వైసిపి నేత జగనే**

**మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ప్రకటనపై విరుచుకుపడ్డ మండల టిడిపి నాయకులు**

**మండల టిడిపి కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు**



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** గతంలో అధికారంలో ఉండి కూడా, నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి సారించని మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి ప్రస్తుతం తెదేపా అధికార పార్టీపై వేలు ఎత్తిచూపడం సరైనది కాదని, గత సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తెదేపా మేనిఫెస్టో పై విమర్శించడానికి కాలి గోరంత హక్కు కూడా లేదని, మండల టిడిపి కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గతంలో వైసిపి ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్న ప్రకాష్ రెడ్డి, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విఫలమైందన్నారు. అంతేకాకుండా రాష్ట్రాన్ని పూర్తిగా మోసం చేయడం మోసాన్ని ప్రజలు గుర్తించారు. అందుకే గత ఎన్నికల్లో మొత్తం రాష్ట్ర యావత్తు వైకాపా ప్రభుత్వం 11 సీట్లకు పరిమితం అయిందని గుర్తు చేశారు. ఐదేళ్ల వైకాపా పాలనలో వెనుకబడ్డ రాష్ట్రం గత వైకాపా పాలనలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా హత్యా రాజకీయాలు, మోసాలు దౌర్జన్యాలు రాజ్యమేలాయి. సొంత పార్టీ కార్యకర్తలని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన, ముఖ్యంగా ప్రముఖ డాక్టర్ సుధాకర్ లాంటి దళిత అధికారులపై దాడి చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికి చెల్లుతుంది. అభివృద్ధి చేయడం చేతకాదు కానీ అభివృద్ధి చేస్తుంటే అడ్డుకోవడం ఎందుకు కుయుక్తులు పన్నడం వైకాపా నాయకులకు అలవాటుగా మారిపోయింది. ప్రస్తుతం అధికార పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల హామీల్లో ఇచ్చిన అన్ని పథకాలను పూర్తి చేసేందుకు ఇంకా అడుగులు వేస్తోందన్నారు. ఇప్పటికే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్, మెగా డీఎస్సీ లాంటి ప్రముఖ పథకాలను ప్రజలను అందించారని తెలిపారు. ఈ పథకాలను అందుకున్న వారిలో వైకాపా నాయకులు కూడా ఉన్నారని విషయాన్ని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వ పథకాలు తీసుకుంటూనే మరోవైపు ప్రభుత్వాన్ని విమర్శించేందుకు సిద్ధం కావడం సిగ్గుచేటని మండపడ్డారు. తెదేపాయంలో చేసిన అభివృద్ధి వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి సరిచూసుకుంటే వైకాపా హయాంలో కనీసం 10 శాతం జరగలేదని తెలిసిపోతోంది. నేడు ఎంతోమంది ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా మద్దతునిస్తూ అన్ని పథకాలను లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి చేసిన ఆగడాల గురించి ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ఆలమూరు సమీపంలో లేఅవుట్ పేరుతో మట్టి దోపిడీ చేసి కోట్ల రూపాయలు దండుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామం నుంచి కనగానపల్లి మండలం తగరగుంట వరకు జరుగుతున్న రోడ్డు పనులు ఆగిపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు. కేవలం ఎన్నికల అప్పుడు మాత్రమే వైకాపా నాయకులకు ప్రజలు ఓటర్లు గుర్తుకు వస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, బీసీ సెల్ నియోజకవర్గ నాయకులు కందులఓబుల పతి, జిల్లా బీసీ సెల్ వెంకట్ నారాయణ, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు గుజ్జుల వెంకటేశులు, తదితర అనుబంధ శాఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమం..



**మడకశిర మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర ఎంపీడీఓ,ఆఫీస్ నందు డివిజన్ స్థాయి టి.ఒ.టి.ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ కార్యక్రమం రెండవ రోజు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్,ఎమ్,టి,ఎల్,రమేష్, ప్రకృతి వ్యవసాయం తొమ్మిది సార్వత్రిక సూత్రాల గురించి హెల్త్ మరియు న్యూట్రిషన్ కిచెన్ గార్డెన్,ఫుడ్ బాస్కెట్,సూర్య మండలం,గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పలు మోడల్లను అదేవిధంగా డీపీఎం,లక్ష్మణ్ నాయక్,మోడల్స్,అయిన ఎటిఎం, మోడల్,రెడ్ గ్రామ్,మోడల్ ఘన జీవామృతం,ద్రవ జీవామృతం వంటి ఇన్పుట్స్ తయారీ ప్రక్రియను అధికారులు పరిశీలించారు. అనంతరం ఏటీఎం మోడల్ లో పలు రకాల విత్తనాలను విత్తడం, జరిగింది అనంతరం పిఎండిఎస్,డ్రాట్ ప్రూఫింగ్ మోడల్ లో సాగుచేసిన పంటలను సందర్శించి అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవో, తిమ్మప్ప ఎన్,ఎఫ్,ఐ,ఎస్,డివిజన్ యూనిట్ ఇంచార్జ్ హెచ్ అండ్ ఎన్,మరియు కమ్యూనికేషన్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గుడిబండలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం.

**హాజరైన రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, సమన్వయకర్త ఈరలక్కప్ప.**

**గుడిబండ మేజర్ న్యూస్:** స్థానిక మండలం కేంద్రంలోని తుమ్మల మారెమ్మ దేవస్థానం వద్ద మంగళవారం వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్ అదే విధంగా గుడిబండ గ్రామపంచాయతీ సర్పంచ్ కరుణాకర్ గౌడ్, అదేవిధంగా జడ్పిటిసి భూతరాజు ఆధ్వర్యంలో బాబు షూరిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప,గుడి బండ మండల రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ చంద్ర శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు స్థానిక నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయని సీఎం చంద్రబాబు తో పాటు కూటమి నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. ఇచ్చిన హామీలను 100% అమలు చేసిన ఘనత మాజీ సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని, బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే 2029 ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసీ ఎమ్మెల్యేగా ఈరలక్కప్పను, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని నాయకులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్, సర్పంచ్ కరుణాకర్ గౌడ్,జడ్పీటీసీ భూతరాజు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి, మండల కన్వీనర్ ఏంజెరే గౌడ్, ఇంట లెక్సెల్ ఫారం అధ్యక్షులు శివానంద,నియోజకవర్గ వాలంటీర్ విభాగం అధ్యక్షులు లక్ష్మి నరసప్ప, నాయకులు భోజ,రంగాదామ, గోవిందరాజు, సర్పంచులు, ఎంపీటీసీ లు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ వాలంటీర్లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమం



**లేపా, మేజర్ న్యూస్ :** లేపాక్షి మండలం కోడిపల్లి పంచాయతీలలో హిందూపురం ఇన్చార్జి దీపికమ్మ ఆదేశాల మేరకు మండల కన్వీ నర్ నిసార్ ఆధ్వర్యం లో మంగళవారం బాబు షూరిటీ– మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ప్రతి గడప గడపకు తిరిగి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్–6 హామీలను గాలికి వదిలేశారని, అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపిం చారు. చంద్రబాబు నమ్మి ఓటు వేసినం దుకు అన్ని వర్గాల ప్రజలు మోసపో తున్నారని,ఈ విషయాలు అన్నింటిని ప్రజలు అందరూ గమనించి రాబోవు రోజులలో ఈ ప్రభు త్వానికి బుద్ధి చెప్పా లన్నారు. ఈ కార్యక్ర మంలో వైయస్సార్సిపి ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## యువతతోనే వికసిత్ భారత్ సాధ్యం

**దేశాబివృద్ధికి నేనేమి చేసాను అని యువత ఆలోచించాలి**

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ మేడా ఆత్మరామ్**

**మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా**




**అనంతపురం, మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కల వికసిత్ భారత్ 2047 లో భాగంగా మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యువ కనెక్ట్ ప్రోగ్రాం ను మెడికల్ కళాశాలలోని సుశ్రుత హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ ఆచార్య డాక్టర్ మేడా ఆత్మరామ్, వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, ఆచార్య డాక్టర్ శంకర్, వికసిక్ భారత్ కోఆర్డినేటర్ సహాచార్య డాక్టర్ వరదరాజులు హాజరయ్యారు. మెడికల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ షారోన్ సోనియా మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక యువత ఉన్న దేశం భారతదేశం అని, యువత ఈ దేశం నాకేమిచ్చిందని కాకుండా ఈ దేశానికి నేను ఏమి చేశాను అని ఆలోచించి 20047వ సంవత్సరానికి భారతదేశ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలన్న లక్ష్యంతో వికసిత్ బారత్ 2047 ను మోడీ ఏర్పాటు చేసి యువతను ఇందులో భాగస్వామ్యులను చేసి దేశ అభివృద్ధిలో వారి సలహాలను సూచనలను తీసుకుంటున్నారని వివరించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ ఆత్మారాం మాట్లాడుతూ యువత ఉద్యోగం చేసే స్థాయి నుంచి ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదిగినప్పుడు భారతదేశం కచ్చితంగా అభివృద్ధి చెందుతుందని, ఆ రకంగా మన వృత్తి తో పాటు మన ప్రవృత్తిలో కూడా మనం బాగా రాణించి వైద్య వృత్తిలో మంచి డాక్టర్లు గానే కాకుండా మనకు ఇష్టమైన రంగంలో కూడా మంచిగా రాణించి దేశ అభివృద్ధికి తోడ్పడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యకృత్వ పోటీలను నిర్వహించి అందులో బహుమతులు పొందిన రేడియాలజీ పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్ రిచా రెడ్డి, ఫిజియాలజీ పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్ రేణుక, మెడికల్ స్టూడెంట్స్ ప్రతిమా యాదవ్, హర్ష శ్రీ విష్ణు, అల్లా రెడ్డి లకు ప్రశంస పత్రం మెమొంటోలను అందించారు. చివరగా దేశాభివృద్ధిలో మేము తప్పక పాల్గొంటామని వైద్యులతో ప్రిన్సిపాల్ ప్రమాణం చేయించారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ దుర్గ, డాక్టర్ సరళ, డాక్టర్ సురేష్, డాక్టర్ ఉమామహేశ్వరరావు, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ పూర్ణ చంద్రశేఖర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ చైతన్య, డాక్టర్ నీరజ, వికసిత్ భారత్ కోఆర్డినేటర్ డాక్టర్ వరదరాజులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అల్బెండజోల్ పంపిణీ ప్రారంభం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఈరోజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ సచిన్ రహెూర్ సెయింట్ అగస్టిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రెవెన్యూ కాలనీ, అనంతపురం నందు లాంఛనంగా ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచితంగా ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. జిల్లాలో మొత్తం 5,99,852 మంది పిల్లలను ఈ కార్యక్రమం ద్వారా లక్ష్యంగా పెట్టుకొని 585364( 97.58%)మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ అందించడమైనది. అసిస్టెంట్ కలెక్టర్ ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ ఈ టాబ్లెట్ నోటి ద్వారా నమిలి చప్పరించి తీసుకోవడం ద్వారా పిల్లలలో కడుపులో ఉండే నులి పురుగులను నిర్మూలించడం, రక్తహీనత, బలహీనత, ఎదుగుదల లోపాలను నివారించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు వంటి 4,750కి పైగా కేంద్రాలలో ఈరోజు మాత్రలు పంపిణీ చేస్తున్నారన్నారు.మాత్ర తీసుకోని పిల్లలకు మాప్–అప్ రౌండ్ ద్వారా తిరిగి ఈనెల 20వ తారీకు నాడు పంపిణీ చేయడం జరుగుతుంది. వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఈ బి దేవి మాట్లాడుతూ జిల్లా లోని 1 సంవత్సరము వయసు ఉన్న పిల్లలు నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలు అందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని ,ఆరోగ్యశాఖ సిబ్బంది మాత్ర వేసుకున్న తర్వాత ఏదైనా దుష్ప్రభావం కలిగితే సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమం అనంతరం వైద్యాధికారి గణాంకాలను ఈ రోజు కార్యక్రమం అనంతరం అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి డా. జి.నారాయణస్వామి, మాట్లాడుతూ పిల్లలందరూ ప్రతి రోజు శారీరక వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ మంచి ఆహారపు అలవాట్లను, వ్యాయామాలను అలవర్చుకోవాలన్నారు. అలాగే విద్యార్థుల చేత చేతుల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఎన్ డి డి నోడల్ అధికారులు డా. నరేష్ , డా. నాగేంద్ర మాట్లాడుతూ పిల్లలందరూ ఆరు నెలలకు ఒకసారి ఈ ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవడం ద్వారా నులిపురుగుల నిర్మూలనతో పాటు మంచి ఆరోగ్యం, చదువు పట్ల శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సుజాత, కరస్పాండెంట్ సిస్టర్ మేరీ, ఎం ఈ ఓ వెంకటస్వామి, రోహిత్ నాయుడు మరియు డెమో త్యాగరాజు , ఆరోగ్య విద్యా అధికారి గంగాధర్,సిబ్బంది ఇన్‌చార్జి రంగస్వామి, జగదీష్, మేనేజర్ డి.రజిత , సైకాలజిస్ట్ సుందర్ రావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతో మెరుగైన ఆరోగ్యం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నులిపురుగుల నివారణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు, కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి కోరారు. నులిపురుగుల నివారణతోనే పిల్లలకు మెరుగైన ఆరోగ్యం సాధ్యమన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా హెడ్మాష్టర్ గొర్తి వెంకట్ మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగులతో శారీరక, మానసిక ఎదుగుదల మందగిస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. గోర్లు పెరగకుండా కత్తిరించాలని, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవాలని, మలమూత్ర విసర్జన అనంతరం చేతులు శుభ్రం చేసుకునే విధానం నేర్పించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే రక్తహీనత, మతిమరుపు లాంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాలలో నులి పురుగుల దినోత్సవం

**బుక్కపట్నం మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం లో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మక్బుల్ హుస్సేన్ అధ్యక్షతన జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి బుక్కపట్నం డాక్టర్ కె సురేష్ ఆహ్వానించడం జరిగింది. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ నులిపురుగులు ఉండడం వల్ల కలిగే అనర్థాలను గురించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగింది. డాక్టర్ కే శ్రీనివాసులు మాట్లాడుతూ అందరూ భోజనం తినే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని తెలియజేశారు. లేని పక్షంలో నులిపురుగులు ఏర్పడే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ ఎన్ రవికుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి ఓబిలేసు అధ్యాపకులు గంగరాజు దస్తగిరి నాగేంద్ర ఆనంద్ హెల్త్ అసిస్టెంట్ మురళీకృష్ణ ఆప్తమలజిస్ట్ అనిల్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ కే సురేష్ విద్యార్థిని విద్యార్థులకు నులి పురుగులకు సంబంధించిన ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు అందజేశారు.